SPEAKING TO YOURSELVES IN PSALMS AND HYMNS AND SPIRITUAL SONGS, SINGING AND MAKING MELODY IN YOUR HEART TO THE LORD;

EPHESIANS 5:19

# Songs Of Life

by

Dr. Asher Andrew

THE LIFE TEMPLE

# SONGS OF LIFE

Songs Written and Tunes Composed by Dr. Asher Andrew


| | |
|---|---|
| Song No. 16: | ఆనందముతో ఆరాధింతున్ |
| Song No. 1 : | ఆరాధనలకు యోగ్యుడ నీవే |
| Song No. 36: | ఆరాధనా ఆరాధనా |
| Song No. 23: | ఆరాధించెదను దేవా |
| Song No. 28: | ఇంటిపైన స్టారు |
| Song No. 46: | ఇశ్రాయేలు స్తోత్రముల మీద |
| Song No. 48: | ఇశ్రాయేలును కాపాడువాడు |
| Song No. 41: | ఈ వ్యాధి బాధలో |
| Song No. 38: | ఉతమ నాయకులం |
| Song No. 47: | ఊరుకో నా ప్రాణమా |
| Song No. 58: | ఎల్ రోయీ |
| Song No. 19: | ఎంతైన నమ్మదగినా దేవా |
| Song No. 10: | ఎందరికో లేని ఈ భాగ్యము |
| Song No. 12: | ఎందుకమ్మ ఏడ్చుచున్నావు |
| Song No. 35: | ఒంటరిగానే వచ్చాను |
| Song No. 2 : | ఓ నా ప్రాణమా |
| Song No. 14: | ఓ మనిషి యోచించవా |

THE LIFE TEMPLE

# SONGS OF LIFE

Songs Written and Tunes Composed by Dr. Asher Andrew


Song No. 9: ప్రశస్తమైన వాడవు యేసుప్రభునకు
Song No. 22: ప్రార్ధనా మాదు ప్రార్ధనా
Song No. 59: ప్రార్ధనలో నేను పోరాడెద
Song No. 50: ప్రియమైన దేవ
Song No. 31: మనస్సున వేదన
Song No. 26: మహాఘనుండా మహోన్నతుండా
Song No. 18: మహిమ ఘనత నీకేనయ్యా
Song No. 6: మాట్లాడుము జీవముగల దేవా
Song No. 39: మారిపోతున్న రోజులు
Song No. 30: మేము యెహోవాను సేవించెదం
Song No. 17: యేసు క్రీస్తు కృపయందు
Song No. 34: విత్తనం విరుగకపోతే
Song No. 4: వస్తున్నా సిలువా చెంతకు
Song No. 40: విడువను దేవా నా యేసయ్యా
Song No. 49: వేనోళ్లతో కొనియాడెదమ్
Song No. 27: శరణం శరణం
Song No. 37: సంవత్సరములు జరుగుచుండగా

THE LIFE TEMPLE

# SONGS OF LIFE

Songs Written and Tunes Composed by Dr. Asher Andrew

Song No. 15: సిలువే నాకు శరణము

Song No. 20: ఓటమి కాదుగా అంతము

Song No. 52: కలువరి సిలువ త్యాగమది

Song No. 60: కన్నీళ్లే కీర్తనలాయే

Song No. 29: కాదని వెళ్ళకుమా

Song No. 43: కాపరివై మమ్ము నడిపించావు

Song No. 13: జ్ఞాన హృదయమును పొందుమా

Song No. 54: చింతించుట న్యాయమా

Song No. 25: తల్లిదండ్రులకన్నా

Song No. 51: తల్లిలా ఆదరణ

Song No. 32: త్రిత్వములో ఉన్నది ఐక్యతా

Song No. 53: నీ కృపాతిశయమును

Song No. 44: నా ప్రాణమా యెహోవాను

Song No. 3: నా యేసయ్యా నా ఆరాధ్యదైవమా

Song No. 56: నా కన్నా నన్ను బాగా

Song No. 45: నీ కృపా జీవముకంటే

Song No. 33: నీ పాదాల చెంతనే దేవా

THE LIFE TEMPLE

# SONGS OF LIFE

Songs Written and Tunes Composed by Dr. Asher Andrew


Song No. 57: నీవే...నీవే నా సర్వము
Song No. 7: నే పాపిని యేసయ్యా
Song No. 11: నేడు ఈ మొరను ఆలకించుమా
Song No. 5: నేనెల్లపుడు (అంతా నా మేలుకే)
Song No. 42: పరమ కుమ్మరి
Song No. 8: ప్రత్యేకమైన వాడను
Song No. 55: ప్రభునీదు సన్నిధిలో
Song No. 24: ప్రభువా నన్ను కరుణించుమా
Song No. 21: ప్రభువా నా దేవా నిన్నారాదించెదా

**01**

పల్లవి : ఆరాధనలకు యోగ్యుడ నీవే – స్తుతి పాత్రుండవు నీవే యేసయ్య
పూజార్హుండవు – నీవే యేసయ్య (2)

1. నను ప్రేమించి – నాకై మరణించి తిరిగి లేచిన వారెవరు (2)
పూజార్హుండవు స్తోత్రార్హుండవు
నా గీతాంజలి నీకే యేసయ్య (2) ||ఆరాధన||

2. మరి మరి నన్ను క్షమియించుటలో నీతో పోలిన వారెవరు – (2)
ఇన్ని మారులు క్షమియించి క్షమా భిక్ష నిచ్చిన
నీకే నాస్తుతి ఆరాధన (2) ||ఆరాధన||

3. ప్రాణము నిచ్చి – కలువరి గిరిలో సర్వము నిచ్చిరిక్తుడవైతివి (2)
నిను పూజించుటలో – భాష చాలని
ఈ ఋణస్తుని స్తుతి అంగీకరించుమా (2) ||ఆరాధన||

Pall: Aaradhanalaku Yogyuda neeve
Stuti patrundavu neeve yesayya
Poojaarhundavu nevve yesayya (2)

1. Nanu preminchi naakai maraninchi tirigi lechina vaarevaru
Poojarhundavu stotrarhundavu
Naa geetanjali neeke yesayya ||Aara||

2. Mari mari nannu kshamiyinchutalo neetho polina vaarevaru
Yinni marulu kshamiyinchi kshama bhiksha nichina
Neeke na stuti aradhana ||Aara||

3. Pranamu nichi kaluvari girilo sarvamu nichi riktudavaitivi
Ninu poojinchutalo Bhasha chalani
Ee runastuni stuthi angeekarinchumaa ||Aara||

**02**

పల్లవి: ఓ నా ప్రాణమా ఏల క్రుంగియున్నావు
నాలో నీవేల తొందరపడుచున్నావు !

1. నిన్ను రక్షించుటకే – రుధిర ధారలే కార్చిన
రక్షకుండు యేసునందే – నిరీక్షించు ప్రాణమా (2)
హృదయమున కలతెందుకని సెలవిచ్చిన యేసునందే
విశ్వసించు ప్రాణమా సన్నుతించు ప్రాణమా (2) ||ఓ నా||

2. తలవెంట్రుకలన్నియు–లెక్కించియున్నాడే

తండ్రి ఆజ్ఞ లేనిదే ఒక్కటైన రాలునా (2)
నిన్ను గూర్చి చింతించే తండ్రిపైన చింతలేసి
నిశ్చింతగా నమ్ముచు విశ్రమించు ప్రాణమా (2) ॥ఓ నా॥

3. నీ శ్రమలలో చూపించు – నీ దేవుని శక్తిని
నశియించే స్వర్ణము అగ్నిచేత స్వచ్ఛముకాదా? (2)
నశియించని నీ విశ్వాసం – పరీక్షకు నిలిచినదై
నిత్యమహిమ కలుగ కారణమగుచున్నదే (2) ॥ఓ నా॥

4. తన సొంత కుమారునే–నీ కొరకై వెనుదీయక
అర్పించిన పరమ తండ్రి నీ అక్కర తీర్చకుండునా (2)
ప్రభువే నా సహాయుడు నరమాత్రుడు ఏమిచేయును
యేసయ్యే తోడుండగా దిగులెందుకు దండగ (2) ॥ఓ నా॥

5. నీకు విలువలేదని అన్నారా నరమాత్రులు
నిన్ను ఒంటరిని చేసి యెదను గాయపరిచారా (2)
నీలో ఉన్నవాడు లోకములో వారికంటే గొప్పవాడు
అన్న సత్యం మరచితివా ప్రాణమా (2) ॥ఓ నా॥

6. ఓటమినే చూచి క్రుంగావా ప్రాణమా
భవిష్యత్తు శూన్యమేనని తలచావా ప్రాణమా (2)
సంద్రంలోనే బాటను వేసిన సర్వశక్తిమంతుడే–
నీ కార్యము సఫలము చేయును సన్నుతించుప్రాణమా (2) ॥ఓ నా॥

Pall: Oh naa pranama Yela krungi yunnavu
Naalo neevela tondarapaduchunnavu

1. Ninnu rakshinchutake Rudhira dhaarale kaarchina
Rakshakundu Yesunande nireekshinchu praanama -2
Hrudayamuna kalathendukani selavicchina yesunande
Viswasinchu praanama sannuthinchu praanama -2

2. Thalaventrukalanniyu lekkinchi yunnaade
Thandri aagna lenide okkataina raalunaa -2
Ninnu goorchi chinthinche thandri paina chintalesi
Nischinthaga nammuchu visvasinchu praanama -2

3. Nee sramalalo choopinchu Nee devuni shakthini
Nashiyinche swarnamu agni cheta swachamu kaadaa -2
Nashiyinchani nee visvaasamu pareekshaku nilichinadai
Nitya mahima kaluga kaaranamaguchunnade -2

4. Thana swantha kumarune Nee korakai venudeeyaka
Arpinchina parama thandri nee akkara teerchakundunaa-2
Prabhuve naa sahaayudu naramaatrudu yemi cheyunu
Yesayya thodundaga digulenduku dandaga -2
5. Neeku viluvaledani annaraa nara maatrulu
Ninnu Ontarini chesi yedanu gaayaparicharaa -2
Neelo unnavadu lokamulo vaari kante Goppavadu
Anna satyam marachitivaa praanamaa -2
6. Otamine choochi krungavaa praanamaa
Bhavishyattu sunyamenani talachava praanamaa -2
Sandramlone baatanu vesina sarva shakthimantude
Nee karyamu safalamu cheyunu sannutinchu praanamma -2

**03**

పల్లవి : నా యేసయ్యా – నా ఆరాధ్యదైవమా
నీవే నా తండ్రివి నా ప్రాణ నాథుడా
నీకే నా ఆరాధనా – నీకే నా జిహ్వార్పణ (2)
1. నా రక్షణ శైలమా – నా ఆశ్రయ దుర్గమా
ఆలోచన కర్తవు – నిత్యుడగు తండ్రివి (2) ॥నా॥
2. ఇంతవరకు సహాయుడైన –ఎబినేజరు దేవుడవు
నాకు తోడుగా వున్న ఇమ్మానుయేలుడవు ॥నా॥
3. నేటి వరకు చాలిన కృపగల నా యేసయ్య
ఇకముందు చూసుకునే యెహోవా యీరే ॥నా॥
4. సజీవులు సజీవులే– నిన్ను స్తుతియించెదరు
ఈ దినము జీవుడనై స్తుతియించుచున్నాను ॥నా॥
5. శ్వాసించే ఈ గాలి–అది నీ జాలి
ఎంతైనా నమ్మదగినా వాత్సల్య పూర్ణుడా ॥నా॥

Pall: Naa Yesayyaa naa aaraadhya daivamaa.
neeve naa thandrivi naa praana naadhuda (2)
Neeke naa aaraadhana neeke na jihvaarpana (2)
1. Naa rakshana Sailamaa - naa aashraya durgamaa-
aalochana Karthavu - nithyudagu thandrivi (2) ॥Naa॥
2. Inthavaraku Sahaayudaina - Ebinezaru devudavu
naaku thoduga Vunna Immanuyeludavu ॥Naa॥

3. Neti varaku chaalina Krupagala naa Yesayya
Ika mundu Choosukune yehova yeere
4. Sajeevulu Sajeevule- ninnu Sthuthiyinchedaru
Ee dinamu jeevudanai - Sthuthiyinchuchunnanu
5. Swaasinche ee gaali-adhi nee jaali
Yenthaina nammadagimaa Vaathsalya poornuda

**04**

పల్లవి : వస్తున్న సిలువా చెంతకు (నా యేసయ్యా)
త్రోసివేయని నా తండ్రి కడకు (2)
1. ఆకర్షించే ఈ లోకమే – వెళ్లితి నే దూరదేశానికి
క్రుంగితి పాపపు కడలిలో – వెడలెనె రక్షణ ఆనందము (1)
క్షేమమె తొలగే క్షామమే మిగిలే – ప్రేమ కరువై గుండె బరువై (1)
దేహి అంటూ వస్తున్నాను– దాసునిగానే చూడుమా (2) ॥వస్తున్న॥
2. పరిశుద్ధాత్మకు ఆలయమైన నా దేహము విలయమాయెన్
ఎరిగి ఎరిగి యెదపై తన్ని – మరి మరి రేపితి నీ గాయముల్
రక్తపు మడుగులో ప్రభువును చూచి ఆ రక్తమె నా ఔషధమంటూ
దేహి అంటూ వస్తున్నాను– దాసునిగానే చూడుమా (2) ॥వస్తున్న॥

Pall: Vasthunna Siluva chenthaku (naa yesayya)
Throsiveyani naa thandri Kadaku (2)
1. Aakarshinche ee lokame - Vellithi ne doora desaaniki
Krungithi paapapu kadalilo - vedalene rakshana anandhamu,
Kshemame tholage kshaamame migile
Prema Karuvai gunde baruvai (1)
Dehee antoo Vasthunnaanu - daasunigaane choodumaa
2. Parishuddhathmaku aalayamaina naa dehamu Vilaya maayen
Yerigi yerigi yedapai thanni - mari mari repiti - nee gaayamul
Rakthapu madugulo Prabhuvunu choochi
aa rakthame naa aushadhamantoo
Dehee antoo vasthunnannu- daasunigaane chooduma (2)

**05**

పల్లవి : నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదన్
నిత్యము ఆయన కీర్తి నా నోట నుండున్

అ.ప. అంతా నా మేలుకే – ఆరాధన యేసుకే
అంతా నా మంచికే – (తన చిత్తమునకు తల వంచితే)
అరాధన ఆపను – స్తుతియించుట మానను (2)
స్తుతియించుట మానను

1. కన్నీళ్లే పానములైన – కఠిన దుఃఖ బాధలైన
స్థితిగతులే మారిన – అవకాశం చేజారిన
మారదు యేసు ప్రేమ – నిత్యుడైన తండ్రి ప్రేమ (2)
మారదు యేసు ప్రేమ – నిత్యుడైన తండ్రి ప్రేమ (2) ॥అంతా॥

2. ఆస్తులన్ని కోల్పోయిన – కన్నవారే కనుమరుగైన
ఊపిరి బరువైన – గుండెలె పగిలినా
యెహూవా యిచ్చెను – యెహూవా తీసికొనెను (2)
ఆయన నామమునకే – స్తుతి కలుగు గాక (2) ॥అంతా॥

3. అవమానం ఎంతైన – నా వారే కాదన్న
నీవు తప్ప ఎవరున్నారు ఆకాశమందునా ?
నీవు నా కుండగా ఏది నాకక్కర లేదు (2)
నీవు నా కుండగా – ఏదీ నాకక్కర లేదు (2) ॥అంతా॥

4. ఆశలే సమాధియైన – వ్యాధి బాధ వెల్లువైన
అధికారము కొప్పుకొని – రక్షణకై ఆనందింతున్
నాదు మనస్సు నీ మీద ఆనుకొనగ ఓ నాథా (2)
పూర్ణశాంతి నే పొంది నిన్నే నే కీర్తింతున్ (2) ॥అంతా॥

5. చదువులే రాకున్న – ఓటమి పాలైన
ఉద్యోగం లేకున్న – భూమికే బరువైన
నా యెడల నీ తలంపులు ఎంతో ప్రియములు (2) ॥అంతా॥
నీవుద్దేశించినది నిష్ఫలము కానేరదు – (2)

6. సంకల్పాన పిలుపొంది – నిన్నే ప్రేమించు నాకు
సమస్తము సమకూడి – మేలుకై జరుగును
యేసుని సారూప్యము నేను పొందాలని (2)
అనుమతించిన ఈ – విలువైన సిలువకై (2) ॥అంతా॥

7. నీవు చేయునది – నాకిప్పుడు తెలియదు
ఇక మీదట నేను – తెలిసికొందును
ప్రస్తుతము సమస్తము – దుఃఖ కరమే (2)
అభ్యసించిన నీతి – సమాధాన ఫలమే (2) ॥అంతా॥

Pall: Nenellappudu Yehovanu Sannuthinchedhan
Nithyamu Aayana Keerthi Naa Notanundun – (2)
Anthaa Naa Meluke – Aaradhana Yesuke
Antha Naa Manchike
Thana Chithamunaku Thala Vanchithe (2)
Aaradhana Aapanu – Sthuthiyinchuta Maananu (2)
Sthuthiyinchuta Maananu

1. Kanneelle Paanamulaina – Katina Dhukhabaadhalaina
Sthithigathule Maarinaa – Avakaasam Chejarinaa (2)
Maaradhu Yesu Prema – Nithyudaina Thandri Prema (4)

2. Aasthulanni Kolpoyinaa – Kannavaare Kanumarugaina
Oopire Baruvaina – Gundele Pagilinaa – (2)
Yehovah Ichenu – Yehovah Theesikonenu (2)
Aayana Naamamunake Sthuthi Kalugu Gaaka (2) || Anthaa||

3. Avamaanam Enthaina – Naa Vaare Kaadhanna
Neevu Thappa Evarunnaru Aakaasamandhuna ?
Neevu Naakundagaa – Edhi Naakakkaraledhu || Anthaa||

4. Ashale Samadhiayina Vyadhi badha velluvaina
Adhikaramukoppukoni rakshanakai anandhintun
Nadu manasu neemeeda anukonagaa o naadha
Poorna shanthi ne pondhi ninne ne keertinthun || Anthaa||

5. Chaduvule rakunna Otami palaina
Vudyogam lekunna Bhoomike bharuvaina
Na yedala nee thalampulu yentho priyamulu
Neevu vuddeshinchinadi nisfalamu kaneradu || Anthaa||

6. Sankalpaana Pilupondhi – Ninne Preminchu Naaku
Samasthamu Samakoodi – Melukai Jarugunu (2)
Yesunee Saaroopyamu Nenu Pondhalani (2)
Anumathinchina Ee Viluvaina Siluvakai (2) || Anthaa||

7. Neevu Cheyunadhi – Naakippudu Theliyadhu
Ika Meedhata Nenu – Thelisikondhunu (2)
Prasthuthamu Samasthamu Dhukhakarame (2)
Abhyasinchina Neethi – Samaadhanaphalame (2) || Anthaa ||

**06**

పల్లవి : మాట్లాడుము జీవముగల దేవా, జీవ నదిని ప్రవహింప జేయుమా

అ.ప. : దయతో మాట్లాడుమా నీవే మాట్లాడుమా
నీ మెల్లని స్వరమున్ వినిపించుమా (2)

1. నీ ధర్మశాస్త్రమునందాశ్చర్యమైన సంగతులను చూచునట్లు
కన్నులు తెరువుమా ॥దయతో॥

2. నీ దాసుడు ఆలకించు చున్నాడయ్యా
ఆజ్ఞనిమ్ము ప్రియ యేసు ప్రభువా ॥దయతో॥

3. నీ కాయాసకరమైనవి నా హృదిలో ఉన్నచో
నీ వాక్యపు వెలుగున పరీక్షింపుమా ॥దయతో॥

Pall: Maatlaadumu Jeevamu gala Deva
Jeeva nadini pravahimpa jeyuma

A pa. Dayatho maatlaaduma neeve maatlaaduma
Nee mellani Swaramun Vinipinchuma (2)

1. Nee dharma Saasthramunandaascharya maina
Sangathulanu choochunatlu Kanulu theruvuma

2. Nee daasudaa lakinchu chunnaa dayaa
Aagna nimmu priya yesu Prabhuvaa

3. Nee Kaayaasa kara mainadi naa hrudilo Vunnacho
Nee Vaakyapu veluguna pareekshinchuma

**07**

పల్లవి : నే పాపిని యేసయ్య – నీవే నన్ను క్షమించవయ్య
అయినను నేను తిరిగి (నిన్ను వంచించానయ్యా) 2

1. నిన్ను నే విడిచిపోయాను పాపాన్ని విడువక పోయాను
అయినను ఓ నాదు ప్రభువ (నీవు నన్ను విడువలేదు) (2) ॥నే॥

2. నీ సిలువ దృశ్యాలు నాకు – గుర్తుకొస్తున్నాయి ప్రభువ
నా పాపవిమోచన కొరకు (చిందించిన రుధిర ధారల్) (2) ॥నే॥

3. నా యేసుక్రీస్తు ప్రభువా – నీవే నన్ను సమకూర్చుమయ్యా
నే చేసిన తీర్మానమును – (ముద్రించి స్థిరపరచుము తండ్రీ) (2) ॥నే॥

Pall: Ne Paapini yesayya- neeve nannu kshaminchaavayya
Ayinanu nenu thirigi (ninnu Vanchinchaanayya) -2

1. Ninnu ne vidichi poyaanu paapaanni Viduvaka poyaanu
Ayinanu o naadu prabhuva (neevu nannu Viduvaledu) 2
2. Nee Siluva drusyaalu naaku-gurthukosthunnayi prabhuva
Naa paapa vimochana koraku
(chindinchina rudhira dhaaral)
3. Naa Yesu Kreesthu Prabhuva neeve nannu
Samakozickumayya
Ne chesina theermaanamunu (mudrinchi
sthiraparachumu thandri) -2

**08**

పల్లవి: ప్రత్యేకమైన వాడను – యేసయ్యకు ప్రత్యేకమైన దానను
సమ్సోను వలె నేను ఈ భువిలో ప్రత్యేకమైన వాడను (2)
1. దైవ భక్తిగల అమ్మ నాన్నకు – ప్రార్ధన ఫలముగా పుట్టితిని 2
నాజీరుగానే చేయబడితిన్ (2) ॥ప్రత్యేక॥
2. దైవిక బలమును పొందితిని – దైవ జ్ఞానముతో నిండితిని (2)
దేవుని పని ముట్టుగా నైతిని (2) ॥ప్రత్యేక॥
3. విజయము పొంది సొలసిపోతిని – దేహి అని ప్రార్థించితిన్ – (2)
దేవునిచే ఉజ్జీవింప బడితిన్ (2) ॥ప్రత్యేక॥
4. బలహీనతను ఎరుగక – శత్రువు ఉచ్చులో చిక్కబడితిన్ (2)
కబోదిగానే మిగిలితిన్ (2) ॥ప్రత్యేక॥
5. దయతో ఆఖరిసారిగా – బలపరచుమని ప్రార్థించగా (2)
విజయముతో సమకూర్చితివి (2) ॥ప్రత్యేక॥

Pall: Prathyekamaina vaadanu Yesayyaku
Prathyekamaina daananu
Samsonu vale nenu-ee bhuvilo Prathyekamaina Vaadanu (2)
1. Daiva bhakthi gala amma naannaku
Praardhana phalamuga puttithini-2
Naazeerugane cheyabadithin (2)
2. Daivika balamunu pondithini
Daiva Gnaanamutho nindithini
Devuni Panimuttugaa naithini (2)
3. Vijayamu pondi Solasipotini Dehee ani praardhinchithin (2)

Devuniche Vujjeevimpa badithin (2)

4. Balaheenathanu yerugaka
Sathruvu Vuchchulo chikkabadithin (2)
Kabodigaane migilithin (2)

5. Dayatho aakhari saariga bala parachumani praardhinchega
Vijayamutho Samakoorchithivi (2)

**09**

పల్లవి : ప్రశస్తమైన వాడవు యేసుప్రభునకు అమూల్యమైన దానవు సృష్టికర్తకు
చేయబోకు వ్యర్ధము ఆ సిలువ త్యాగము
చేయకు నిరర్ధకము ప్రభుకృప యాగము
(ఆడుకోకు నీదు విలువైన ఆత్మతో) (2)

1. కార్చెను నీకై అమూల్యమైన రక్తమును
(నిన్ను విమోచింప అర్పించెను సమస్తము) (2) ॥ప్రశస్తమైన॥

2. ఇచ్చెను నీకు అమూల్యమైన జీవితము
(పోతేరాదు ఇక రెండవ అవకాశము) (2) ॥ప్రశస్తమైన॥

3. ఇచ్చెను నీకు అమూల్యమైన వాక్యము –
(ఆత్మీయ ఎదుగుదల నీకు దయ చేయను) (2) ॥ప్రశస్తమైన॥

4. దేవుడు కలిగెనే అమూల్యమైన తలంపులు
(వాటి మొత్తము లెక్కకు మించినది) (2) ॥ప్రశస్తమైన॥

5, ఇచ్చెను నీకు అమూల్యమైన వాగ్దానము
(దేవ స్వభావమున పాలివారగుటకు) (2) ॥ప్రశస్తమైన॥

Pall: Prasastha maina vaadavu Yesu prabhunaku
Amoolyamaina daanavu srushti Karthaku (2)
Cheyaboku Vyardhamu aa Siluva thyaagamu
Cheyaku nirardhakamu Prabhu krupa yaagamu
(Aadukoku nee Vilu vaina aathmatho (2)

1. Kaarchenu neekai amoolyamaina rakthamunu
(ninnu Vimochimpa arpinchenu Samasthamu (2)

2. Ichchenu neeku amoolyamaina jeevithamu
(Pote raadu ika rendava avakaasamu) (2)

3. Ichchenu neeku amoolya maina Vaakyamu.
(Aathmeeya yedugudala neeku daya cheyanu) (2)

4. Devudu Kaligene amoolyamaina thalampulu

vaati motthamu lekkaku minchinadi) (2)

5. Ichchenu neeku amoolyamaina Vaagdanamu-
(Deva Swabhaavamuna paalivaaragutaku) (2)

**10**

పల్లవి : ఎందరికో లేని ఈ భాగ్యము – దేవుడె మిమ్మును ఏర్పరచెను (2)
పరమ కుమ్మరి యేసు ప్రభువే (2) త్రోయక నిన్ను సారెపై ఉంచెను
ఎటువంటి పాత్రగా యున్నావో – ఆలోచించవ ఇకనైనా

1. అపవిత్రతతో నిండి యున్నావా – ఘనహీనమైన పాత్రగా నీవు (2)
యేసుని రక్తము కడిగినచో ఘనమైన పాత్రగా మలచును నిన్ను ॥ఎంద॥

2. నోటి మాంద్యము నీకున్నను – మట్టి పాత్రవు నీవైనను (2)
దేవుని చేతిలో పడితేనే – బలమైన పాత్రగా మలచును నిన్ను ॥ఎంద॥

3. ఖాళీయగుటకు ఇష్టమైనచో – నింపబడిన పాత్రగా చేసి (2)
ప్రార్థన యోధునిగా మలచి – కరుణా పాత్రగా చేయును నిన్ను ॥ఎంద॥

4. పిరికివాడిగా నీవున్నను – ప్రభువును నీవు బొంకినను
పశ్చాత్తాపము కలిగినచో – ప్రశస్తమైన పాత్రగా తొలచును నిన్ను ॥ఎంద॥

5. ప్రభువు పిలుపుకు లోబడి నీవు – పరిశుద్ధమైన పాత్రగా వుంటే
యజమానుడు తన మహిమకై – సేవ పాత్రగా తొలచును నిన్ను ॥ఎంద॥

6. విద్యాభ్యాసము లేకున్నను – వెనుక చరిత్ర లేకున్నను
నమ్మకత్వమే నీకున్నచో – ఘనమైన పాత్రగా మలచును నిన్ను ॥ఎంద॥

Pall: Yendariko leni ee bhaagyamu -
Devude mimmunu yerparachenu (2)
Parama Kummari yesu prabhuve (2).
Throyaka ninnu Saarepai Vunchenu-
yetuvanti paathraga yunnaavo- aalochinchava ikanaina

1. Apavithrathatho nindi yunnava-
Ghanaheena maina patraga neevu
Yesuni rakthamu Kadiginacho -
Ghanamaina paathraga malachunu ninnu ॥Yenda॥

2. Noti maandyamu neekunnanu
Matti paathravu neevainanu
Devuni chethilo padithene-

Balamaina paathraga malachunu ninnu ॥Yenda॥

3. Khaaleeyagutaku ishtamainacho
Nimpabadina paathraga chesi
Praardhana yodhuniga malachi
Karunaa paathraga cheyunu ninnu ॥Yenda॥

4. Pirikivaadiga neevunnanu
Prabhuvunu neevu bonkinanu
Paschaatthapamu kaliginacho
Prasasthamaina pathraga tolachunu ॥Yenda॥

5. Prabhuvu Pilupuku lobadi neevu
Parishaddhamaina paathraga unte
Yajamaanudu thana mahimakai -
Seva paathraga tholachunu ninnu (2), ॥Yenda॥

6. Vidyabhyansamu lekunnanu-
venuka charitura lekunnanu
Nammakathwame neekunnacho
Ghana maina Paathraga malachunu ninnu ॥Yenda॥

**11**

పల్లవి : నేడు ఈ మొఱ్ఱను ఆలకించుమా – నాదు ఈ మనవి కాదనకుమా (2)
అను పల్లవి : ఇదియే నా ప్రార్థన – ఆక్రందనా –
ఇదియే నా విజ్ఞాపన ఇదియే ఆలాపన (2)

1. నీ సన్నిధి రాని యెడల – తోడుకొని పోకుమా (2)
నీకు ఇష్టమైన కార్యము – చేయ నాకు నేర్పుమా (2) ॥ఇదియే॥

2. నీ చిత్తము నెరవేర్చ – నాదు పరుగు కడతేర్చ (2)
నిన్నే నే ఘనపరచి – నిత్యమహిమలో చేర్చుమా (2) ॥ఇదియే॥

3. నీదు సారూప్యమును – నాలో ఏర్పరచుమా (2)
నా యొక్క మనస్సు మార్చి – రూపాంతర పరచుమా (2) ॥ఇదియే॥

4. సమయమును పోనియ్యక – ఆత్మతో నింపుమా (2)
కడవరకు సాక్ష్యమును – దయతో కాపాడుమా (2) ॥ఇదియే॥

Pall: Nedu ee moranu aalakinchuma-
Naadu ee manavi kaadanukumaa

Anupallavi: Idiye naa praardhana aakrandanaa
Idiye naa Vignaapana Idiye aalaapana

1. Nee Sannidhi raani yedala thodukoni pokumaa (2
Neeku ishtamaina Kaaryamu-Cheya naaku nerpumaa
2. Nee chitthamu neraverchi - naadu parugu Kadatherchi (2)
Ninne ne ghana parachi - nithya mahimalo cherchumaa
3. Needu Saaroopyamanu - naalo yerparachuma (2)
Naa yokka manasu maarchi-roopaanthara parachumaa (2)
4. Samayamunu poniyyaka - aatmatho nimpumaa
Kadavaraku Saakshamnu dayatho Kaapaadumaa (2)

**12**

పల్లవి : ఎందుకమ్మ ఏడ్చుచున్నావు – ఎవరిని వెదకుచున్నావు (2)
అను పల్లవి : కష్టాలే లేకపోతే కిరీటమే వచ్చేదా? (2)
కన్నీరే రాకపోతే ఆదరణ కలిగేదా ? (2)

1. లాజరు జీవితములో ఆలస్యము లేకపోతే
క్రీస్తుని మహిమను చూచేవారా (2)
ఆలస్యమయ్యిందని ఆతురపడకు – ఒత్తిడి పెరిగిందని ఓపిక కోల్పోకు
విశ్వసించువాడు కలవరపడడు (2) ॥ఎందు॥
2. యోసేపు చెరసాలకు పంపబడకపోతే
ప్రధానమంత్రిగా అయ్యేవాడా ? (2)
కష్టాలే లేకపోతే కిరీటమే వచ్చేదా ? కన్నీళ్లే రాకపోతే ఆదరణ కలిగేదా
నీ చింతలంతటిని యేసు పైన వేయుమా ॥ఎందు॥
3. క్రీస్తేసు మనకొరకై మరణించకపోతే – పునరుత్థాన శక్తి కలిగేదా (2)
ముళ్లే లేకపోతే కృపను ఎట్లు చూచేది ?
పరీక్షే లేకపోతే హెచ్చింపు కలిగేనా ?
బలహీనతయందే అతిశయించుమా ॥ఎందు॥
4. బేతనియ కుటుంబమున కష్టాలు రాకపోతే
క్రీస్తుని మహిమను చూచేవారా ?
యేసుని ప్రియులకే కష్టాలు కలిగేది –
ఆ అగ్ని పరీక్షలే విశ్వాసము పెంచేది
నిత్య మహిమ ఘనతకు కారణమగుచున్నవి ॥ఎందు॥

Pall: Yendukamma yedchuchunnaavu yevarini a Vedakuchunnaavu
Anupallavi: Kashtaale lekapothe kireetame vachchedaa (2)

Kanneere raakapothe aadarana kaligedaa (2)

1. Laazaru jeevithamulo aalasyamu lekapote
kreesthuni mahimanu choochevaara ? (2)
Aalasyamayindani aathurapadaku -
Votthidi perigindani vopika kolpoku (2)
Viswasinchu vaadu kalavara padadu (2) ॥Yendu॥

2. Yosepu cherasaalaku pampabadaka pothe
Pradhaana manthriga Ayyevaadaa
Kashtale leka pothe kireetame vachchedaa?
Kannelle rakapothe aaradhana kaligedha
Nee chinthalanthatini yesu paina veyumaa ॥Yendu॥

3. Kreesthesu mana korakai maraninchaka pote
Punaruthana shakthi kaligedaa
Mulle lekapote krupanu yetlu choochedi
Pareekshale lekapothe hechimpu Kaligenaa (2)
Balaheenatha yande athishayinchuma ॥Yendu॥

4. Bethaniya Kutumbamuna kashtaalu raakapote
Kreesthuni mahimanu choochevaraa ?
Yesuni priyulake kashtalu kaligedi
Aa agni parickshale viswasamu penchedi
Nitya mahima ghanathaku-kaaranamaguchunnavi ॥Yendu॥

**13**

పల్లవి : జ్ఞానహృదయము పొందుమా – దినములు లెక్కించను (2)
క్రీస్తు న్యాయపు తీర్పుకై – సిద్ధపడుమా సంఘమా (2)

1. ఆత్మల కొరకై నీకు కలిగిన యావత్తును వ్యయపరచుమా (2)
నిన్ను నీవే వ్యయపరచుకొని అతిశయ కిరీటము పొందుమా(2) ॥జ్ఞాన॥

2. ఆత్మీయ పందెపు రంగమందు – ఓపికతో పోరాడుమా (2)
అన్నిట మితముగా నుండి – అక్షయ కిరీటము పొందుమా (2) ॥జ్ఞాన॥

3. సేవ చేసే ఓకాపరి మందకు మాదిరిగా ఉండి (2)
ప్రధాన కాపరి నుండి నీవు మహిమ కిరీటము పొందుమా (2)॥జ్ఞాన॥

4. శోధనలలో జయము పొంది – సిద్ధపడుమా శ్రమలు పొంద

అంతము వరకు నిలిచియుండి జీవ కిరీటము పొందుమా (2) ॥జ్ఞాన॥
5. క్రీస్తుని రాకడ నపేక్షించి - విశ్వాసము కాపాడుకొనుచు మంచి
పోరాటము పోరాడి - నీతి కిరీటము పొందుమా (2) ॥జ్ఞాన॥

Pall: Gnaana hrudayamu ponduma - dinamulu lekkinchanu (2)
Kreestu nyaayapu theerpukai - Siddhapaduma Sanghama

1. Aathmala korakai neeku kaligina-
Yavathunu Vyayaparachuma
Ninnu neeve vyaya parachukoni
Athisaya Kireetamu pondumaa. ॥ Gnaana ॥

2. Aathmeeya pandepu rangamandu -
Opíkatho poraadumaa (2)
Annita mithamugaa nundi-
Akshaya Kireetamu pondumaa ॥ Gnaana ॥

3. Seva chese O Kaaparee - mandaku maadiriga Vundi (2)
Pradhaana Kaapari nundi neevu-
Mahima Kirectamu pondumaa (2) ॥ Gnaana ॥

4. Sodhanalalo jayamu pondi - Siddhapaduma sramalu ponda
Anthamu varaku nilichi yundi -
Jeeva Kireetaman pondumaa ॥ Gnaana ॥

5. Kreesthuni raakada napekshinchi -
Viswaasamu Kaapaadukonuchu
Manchi poratamu poradi Neethi Kireetamu pondumaa (2)

**14**

పల్లవి : ఓ మనిషి యోచించవా - ఎటువెళ్ళునో నీయాత్మ
పరలోకమా - నరకమా నేడే తీర్మానించుమా

అనుపల్లవి: మట్టిపాలు కాకముందే మనసుమార్చుకో -
యేసుక్రీస్తునే నీ మదిలో చేర్చుకో తరుణముండగానే తీర్మానించుకో
(సూక్ష్మంలో మోక్షం నేడే పొందుకో) (2)

1. ఎటునుండి వచ్చావు ఎక్కడికి పోతావు -
మన్నైనది వెనుకటివలెనే మంటికి చేరును
ఆత్మ దాని దయచేసిన దేవుని చెంతచేరును
పరమాత్ముని చేరను ఆత్మశుద్ధి అవసరం

నీ కొరకై కార్చిన యేసుని రక్తమే ఔషధం ॥మట్టి॥

2. లక్షాధికారివైన, వందడాక్టర్లే వెంటున్న
మరణాన్ని ఆపే మంత్రం ఎవరిచెంతలేదురా
పాపమునకు జీతంమరణం యేసే జయించె మరణం
యేసుప్రభుని విశ్వసించిన తీర్పును తప్పించును
మరణము నుండి జీవములోనికి నిన్ను దాటించును ॥మట్టి॥

3. పేరు పేరు అంటూనీవు నీ రక్షణ మరిచావు
ఆత్మ నిన్ను విడువగా పేరుకూడా పిలువరు
నీవు నడిచే ఈ నేలే నీ శవమును కప్పునే
నిత్యమైన ఆత్మతో ఆటాడుట న్యాయమా
ఆత్మను రక్షించే యేసుని వేడుమా నేస్తమా ॥మట్టి॥

4. శూన్యభావనే నిన్ను వెంటాడుచున్నదా
ఆత్మ యొక్క ఒంటరితనమే వేధించుచున్నదా
పరమాత్ముని బంధమును తెంచిన నీ పాపమే
ఒప్పుకొనిన నిన్ను క్షమియించును తక్షణమే
కాదంటు వెళ్ళిపోకు క్రీస్తుని ప్రేమను విడనాడి ॥మట్టి॥

Pall: O manishi yochinchavaa- yetovelluno nee yaathma.
Paralokamaa- narakamaa-nede theermaninchuma

A.pallavi: Mattipaalu Kaakamunde manasu maarchuko.
Yesu kreesthune nee madilo cherchuko
Tharuna mundagaane theermaninchuko
(sookshmamlo moksham nede ponduko (2)

1. Yetunundi Vachchaavu - yekkadiki pothaavu
Mannayinadi venukati valene mantikicherunu
Aaathma daani chesina devuni chentha cherunu
Paramaathmuni cheranu aathma suddhi avasaram
Nee korakai kaarchina yesuni rakthame aushadham ॥ Matti॥

2. Lakshaadhi kaari vaina vandadoctarle ventunna
Maranaanni aape manthram yevari chentha leduraa
Paapamunaku jeetham maranam-

Yese jayinche maranam
Yesu Prabhuni Viswasinchina theerpunu thappinchunu
Maranamu nundi Jeevamuloniki daatinchunu ॥Matti॥

3. Peru peru antoo neevu nee rakshana marichaavu -
Aathma ninnu viduvaga perukooda piluvaru
Neevu nadiche ee nele nee savamunu kappune
Nithya maina aathmatho aataaduta nyaayamaa
Aatmanu rakshinche yesuné veduma nesthamaa ॥Matti॥

4. Soonya bhaavane ninnu ventadu chunnada
Aathma yokka ontarithaname vedinchuchunnada
Paramaathmuni bandhamunu thenchina nee paapame
oppukonina ninnu kshammiyunchunu thakshaname
Kaadantu vellipoku kreestunu premanu Vidanaadi ॥Matti॥

**15**

పల్లవి : సిలువే నాకు శరణము నాకు రక్షణయు (2)
ఆ సిలువలో ప్రభు చావొందెను (2)
కారెను రక్తము ధారలాయెను (2)

1. పాపపు గోడలు పాతాళమందు కూలెను (2)
పరలోకము - భూలోకము - ఏకమాయెను (2)
పాపికి ప్రభువుకు - సంధి కుదిరెను (2) ॥సిలువే॥

2. మరణము ఓడెను... సాతాను తలయు చితికెను (2)
జీవము గెలిచెను... తెరయు చినిగెను (2)
నా భారము తీరెను... తొలగి పోయెను ॥సిలువే॥

3. నా దేహము ప్రభుక్రీస్తుదే - విలువైన రక్తముచే విమోచించె
పరిశుద్ధమును సజీవయాగముగా - నీ సేవకే అంకితం (2) ॥సిలువే ॥
ఆపాదమస్తకము అర్పించెద నిరతం - తుదిశ్వాస విడిచే వరకు (2)

4. మరల వచ్చుచున్నాడు - నాకై యేసు రారాజుగా (2)
కడబూరయు మ్రోగగా - ఆయనతోనే వెళ్ళెదన్ (2)
కన్నీరు తుడిచి వేయున్- నా యేసు నాథుడు (2) ॥సిలువే॥

Pall: Siluve naaku Saranamu naaku rakshanayu (2)
Aa Siluvalo Prabhu chaavondenu (2)
Kaarenu rakthamu dhaaralaa yenu (2)

1. Paapapu godalu paathaalamandu koolenu (2)
Paralokamu bhoolokamu yekamaayenu (2)
Paapiki prabhuvuku - Sandhi kudirenu (2)
2. Maranamu odenu saathaanu thalayu chithikenu
Jeevamu gelichenu terayu chinigenu (2)
Naa bhaaramu teerenu tholagi poyenue
3. Naa dehamu Prabhu kreesthude
Viluvaina rakthamuche vimochinche
Parishuddhamunu sajeeva yaagamugaa nee sevake ankitam
Aapaada masthakam arpincheda niratham
thudi swasa vidiche varaku (2)
4. Marala Vachchuchunnaadu naakai yesu raaraa juga -2
Kadaboorayu mrogagaa - Aayanathone velledan (2)
Naa kanneeru thudichi veyun- naa yesu naadhudu (2)

**16**

పల్లవి: ఆనందముతో ఆరాధింతున్ – సంతోషముతో స్తుతియించెదను
గంతులు వేసి గానము చేసెదను
1. పాపినై యుండగనే క్రీస్తు నా కొరకు చనిపోయెను (2)
నా కొరకై ప్రాణమర్పించెన్ – నన్ను వెదకి రక్షించెను
2. అపరాధములచే చచ్చియుండగా – క్రీస్తుతో కూడ బ్రతికించెను (2)
పాపబంధకము తొలగించెను – నిత్యజీవం నా కొసగెను
3. కృంగియున్న వేళలలో నన్ను – పైకి లేవనెత్తెను (2)
కృశియించిన వేళలలో – వెన్నుతట్టి బలపరచెన్ (2)
4. సమస్తమును కోల్పోయిన – నా ఆశలె ఆవిరైన (2)
నీవే నా తోడుండగా – ఇక నిన్నే ఆరాధించెద (2)

Pall: Aanandhamutho aaradhinthun - Santoshamutho
sthuthiyinchedhanu
"Ganthulu vesi gaanamu chesedhanu"

1. Paapinai yundagane kreesthu - naa koraku chanipoyenu (2)
“Naa korakai praanamarpinchen - nannu vedhaku
rakshinchenu (2) ॥Aa॥

2. Aparaadhamulache chacchiyundaga - kreesthutho kuda brathikinchen (2)
"Paapabandhakamu tholaginchenu - nithyajeevam naa kosagenu (2) ॥Aa॥
3. Krungiyunna velalalo nannu - paiki levanetthenu (2)
Krushiyinchina velalalo - vennuthatti balaparachen (2)॥Aa॥
4. Samasthamunu kolpoyina - naa aashale aaviraina (2)
Neeve naa thodundaga - ika ninne aaradhinchedha (2)॥Aa॥

**17**

పల్లవి: యేసు క్రీస్తు కృపయందు – తానిచ్చు జ్ఞానమందు
అభివృద్ధి పొందాలని – ఆశించుచున్నాను
అ.ప: అదే నా ఆకాంక్ష – అదే నా విశ్వాసం
అదే నా ప్రార్ధన – అదే నా తీర్మానం
1. సత్యమైన వాక్యము – నిత్యమైన వాక్యము
వెలిగించు వాక్యము – స్తుతించు వాక్యము
2. పరిశుద్ధ వాక్యము – ఆజ్ఞాపించు వాక్యము
వాక్యమైన యేసు క్రీస్తు – శుద్ధీకరించును
3. ఈ వాక్యము నేను – పాలవలె అపేక్షించుచు
రక్షణయందు – నే ఎదుగు చుందును
4. యేస్తు క్రీస్తు గూర్చిన – అనుభవ జ్ఞానమందు
అభివృద్ధి పొంది – నే ఫలియింతును

Pall: Yesu kreesthu krupayandhu - thaanicchu gnaanamandhu
"Abhivruddhi pondhalani aashinchuchunnanu
Anu Pallavi: Adhe naa aakaanksha - adhe naa vishwaasam "Adhe naa praardhana - adhe naa theermaanam || yesu kreesthu||
1. Sathyamaina vaakyamu - nithyamaina vaakyamu "Veliginchu vaakyamu - sthuthinchu vaakyamu ॥Adhe॥
2 Parishuddha vaakyamu - aagnaapinchu vaakyamu
Vaakyamaina yesu kreesthu - shuddhekarinchunu ॥Adhe॥
3. Ee vaakyamunu nenu -paalavaleapekshinchunu
Rakshanayandhu - ne edhugu chundhunu ॥Adhe॥
4. Yesu kreesthu goorchina - anubhava gnaanamandhu"Abhivruddhi pondhi - ne phaliyinthunu॥Adhe॥

**18**

పల్లవి: మహిమ ఘనత నీకేనయ్యా - జ్ఞానం నీతి నీవేనయ్యా - (2)
నా పరిశుద్ధతయు నీవేనయ్యా - నా విమోచనము నీవేనయ్యా

1. నా పాపముల కొరకై నీవే - ప్రాణమర్పించితివి - (2)
నా దోషములన్నిటిని - నీవే క్షమించితివి - (2)
నన్ను నూతన సృష్టిగా చేసితివి - నాకు విడుదల నిచ్చితివి ||మహిమ||

2. నేల మంటితో నిర్మించి - రూప మిచ్చితివి
నా నాసిక రంధ్రములో - జీవ మూదితివి - (2) -2
నాకు నూతన జీవం నొసగితివి - నీ ఆలోచనతో నడిపితివి ||మహిమ||

3. శాశ్వత ప్రేమతో - నన్ను రక్షించితివి
యేసయ్యా నీ కృపతో - నన్ను రక్షించితివి
నన్ను నూతన వ్యక్తిగా మార్చితివి - నిత్య సంతోషముతో నింపితివి -2

Pallavi: Mahima ghanatha neekenayya - gnaanam neethi neevenayya
Naa parishuddhathayu neevenayya - naa vimochanamu neevenayya

1. Naa paapamula korakai neeve - praanamarpinchithivi
Naa dhoshamulannitini - neeve kshamiyinchithivi
Nannu noothana srustigaa chesithivi - naaku vidudhala nicchithivi

2. Nela mantitho nirminchi - roopamichithivi
Naa naasika randhramulo - jeeva moodhithivi
Naaku noothana jeevam nosagithivi - nee aalochanatho nadipithivi

3. Shashvatha prematho nannu rakshinchithivi
Yesayya nee krupatho nannu rakshinthivi
Nannu noothana vyakthiga maarchithivi - nithya
santoshamutho nimpithivi (2)

**19**

పల్లవి : ఎంతైన నమ్మదగినా దేవా - ఎంతైన నిన్ను ఆరాధించెదా
అనుపల్లవి : అనుదినము నూతనముగా వాత్సల్యము పుట్టుచున్నది అందుకే
మేము ఇంకా లయము కాలేదు

1. మాటిమాటికి నీదు గాయము నేను రేపిన
దినదినము నాదు క్రియలతో విసిగించిన
నీదు నమ్మకత్వమే నన్ను శుద్ధుని చేసెను ||అను||

2. నమ్మదగని వారిగ మేము ఉండగా
నీదు వాగ్దానంబులన్ మాకు నిచ్చితివి
నీదు నమ్మకత్వమే వాటిని నెరవేర్చునే ॥అను॥

3. పిలచువాడు నమ్మదగిన దేవుడైయున్నాడు
సహవాసమునకు పిలచి స్థిరపరచువాడు
నమ్మకముగా ప్రేమించి నిన్నే సేవింతుమ్ ॥అను॥

Pall: Yenthaina nammadagina deva
Yenthaina ninnu Aradhinchedaa

A. Pallavi. Anudinamu noothanamugaa vaathsalyamu puttuchunnadi
Anduke memu inka layamu kaaledu

1. Maati maatiki needu gaayamu nenu repina
Dina dinamu naadu kriyalatho visiginchina
Needu nammakatwame nannu suddhini chesenu ॥Yentha॥

2. Namma dagani baariga menu vundaga
Needu vaagdanambulan maaku nichchithivi
Needu nammakathwame vaatini neraverchune ॥Yentha॥

3. Piluchuvaadu nammadagina devudai yunnaadu
Sahavaasamunaku pilichi sthiraparachu vaadu
Nammakamuga preminchi ninne sevinthum ॥Yentha॥

**20**

పల్లవి : ఓటమి కాదుగా అంతము క్రీస్తులో ఎన్నడు – (2)

1. తృణీకరించారని......... పనికిరాలేవని......
తృణీకరించారని.......... పనికిరాలేవని........
అవమానించి నిను వెలివేసి – తీరని అన్యాయం చేశారా (2)
తృణీకరించబడిన రాయే – క్రీస్తులో తలరాయి అవుతుందిలే ॥ఓటమి॥

2. నీవు మాకొద్దని..... అబ్షాలోమే ముద్దని
నీవు మాకొద్దని......... అబ్షాలోమే ముద్దని
తృణీకరించి పరువే జార్చి – ఎదలో బాధే మిగిల్చారా (2)
తృణీకరించబడిన దావీదునే తరతరములకే రాజుగా జేసే (2) ॥ఓటమి॥

3. ఆశలే అడియాశలై – ఆకలి కేకలు వినలేనని
బ్రతుకు బ్రతుకలేనని – బిడ్డను పెంచలేనని

అమానుషంగా నిన్ను వెలివేసి - అనాథగా నిన్ను చేశారా (2)
హాగరును చూచిన మన దేవుడే - మానవ రాతను మార్చాడులే (2)

4. బ్రతుకే ముక్కచెక్కలై - శూన్యపు చీకటి వెక్కిరించెనా
బ్రతుకే ముక్కచెక్కలై - శూన్యపు చీకటి వెక్కిరించెనా
ఉద్యోగ జీవితము, కుటుంబ జీవితము - కుప్పగూలిపోయినదా(2)
శూన్యపు సృష్టి ప్రభు మాటే వినగా
చాలా మంచిదిగా మార్చుచెందెగా (2) ॥ఓటమి॥

5. నీవో అపొస్తలుడవా - నీ ప్రసంగము కొరగానిదే
పౌలునే ఎదిరించినా - చెరలో వేయించినా
తృణీకరించి ఏకాకి చేసినా - ఎన్నో పత్రికలు వ్రాశాడులే (2)
నేటి సంఘములకు పౌలునే నేర్పరియైన శిల్పిని చేసే (2) ॥ఓటమి॥

6. పుట్టుకలోనే చంపాలని బిడ్డగ నదిలోనే పారవేసినా
మాపై అధికారివా - నీతో మాకిక పనిలేదని
తృణీకరించి అవమానించి ఎన్నో మార్లు ఎదిరించినా (2)
తృణీకరించబడిన మోషేనే మహా నాయకునిగ మార్చాడులే(2) ।ఓటమి॥

Pall: Otami kaaduga anthamu kreesthulo yennadu (2)

1. Thruneekarinchaarani... paniki raalevani
Thruneekarinchaarani... panikiraalevani....
Avamaaninchi ninu velivesi theerani anyaayam chesaara
Thruneekarichabadina raaye
Kreesthulo thala raayi avuthundile ॥Otami॥

2. Neevu maakoddani - Abshaalome muddaní
Neevri maakoddani - Abshaalome muddani
Thruneekarinchi paruve jaarchi yodalo baadhe migilchaara
Thraneekarinchabadina Daveedune -
Tharatharamulaku rajuga jese (2) ॥Otami॥

3. Aasale adiyaasalai - aakali kekalu vinalenani
Brathuku brathakalenani - biddanu penchalenani.
Amaanushanga ninnu velivesi-anaadhaga ninnu chesaaraa
Haagurunu choochina mana devude
Maanava raathanu marchadule ॥Otami॥

4. Brathuke mukka chekkalai -
Soonyapu cheekati vekkirinchena
Brathuke mukkachekkalai -
Soonyapu cheekati vekkirinchena
Vudyoga jeevithamu kutumba jeevithamu
Kuppagooli poyinada
Soonyapu Srushti Prabhu maate vinaga
Chaalaa manchidiga maarpu chendega (2) ॥Otami॥

5. Neevo aposthuludavaa - nee prasangamu koragaanide
Paulune yedirinchina - cheralo veyinchina
Thruneekarinchi yekaaki chesina
Yenno patrikalu vaasaadule (2) ॥Otami॥
Neti Sanghaamulaku poulune-nerparíaina Silpini chese

6. Puttukalone champaalani - biddaga nadilone paaravesina
Maa pai adhikaariva- neetho maakika paniledani
Thruneekarinchi avamaaninchi- yenno maarlu yedirinchina
Thruneekarimpabadina Moshene-
Mahaa naayakuniga maarchaadule ॥Otami॥

**21**

పల్లవి : ప్రభువా నా దేవా నిన్నారాధించెదా
అనుమానించక నిన్నే అరాధించెదా

అనుపల్లవి : కడవరకు నన్ను భరియించె నీ బాహువుకై స్తోత్రం (2)
రాకడవరకు నన్ను నడిపించే నీ కరములకై స్తోత్రం (2)

1. పిండమునై నేనుండగనే నీ చేతులతో నన్ను రూపించి
గర్భమునుండి భరియించి నన్ను మోయుచుంటివే
భూమికి నే బరువైన నీకెన్నడైన బరువౌతానా
చింతలన్ని నీపైవేసి – నిశ్చింతగా ఆరాధించెదా (2) ॥కడ॥

2. దుష్టునినుండి రక్షింప – నీ చేతులను పొడిపించుకొని
గాయపడిన ఆ చేతులతో – నా కన్నీటిని తుడిచితివే
అరచేతులలో చెక్కుకొని – హరియింపక నన్ను కాపాడి
ముదిమివరకు నన్నెత్తుకొని – అలయక మోయుచుంటివే ॥కడ॥

3. జీవిత సాగరపయనంలో – మునుగుచున్న ఆ తరుణంలో
రక్షించుమా అని వేడగా – చెయ్యి చాచి సమకూర్చితివే
లోబడ నొల్లని వారిగా – చెడుత్రోవను పోవుచుండగా
దినమంతయు – చేతులుచాపి అలయక వేచియుంటివే (2) ॥కడ॥

Pall: Prabhuvaa naadevaa ninnaaraadhinchedaa
Anumaaninchaka ninne aaraadhinchedaa

Anu Pallavi: Kadavaraku nannu bheriyinche
Nee baahuvukai sthothramu (2
Raakada varaku nannu nadipinche
Nee karamulakai sthothramu

1. Pindamunai nenundagane, nee chethulatho Nannu roopinchi
Garbhamu nundi bhariyinchi nannu moyuchuntive
Bhoomiki ne baruvaina neekennadaina baruvouthaanaa
Chinthalanni neepai vesi nischinthaga aaraadhinchedaa (2)

2. Dushtuni nundi rakshimpa-nee chethualanu podipinchukoni
Gaaya padina aa chethulatho naa kanneetini thudichithive
Arachethulalo chekkukoni-hariyimpaka nannu kaapaadi
Mudimi varaku nannetthukoni-alayaka moyuchuntive

3. Jeevitha Saagara payanamlo-munuguchunna aa tarunamlo
Rakshinchuma ani vedagaa- cheyyi chaachi samakoorchlitive
Lobadanollani vaarigaa - cheduthrovanu povuchundaga
Dinamanthayu-chethulu chaapi-alayaka vechiyuntive

**22**

పల్లవి : ప్రార్థనా మాదు ప్రార్థనా – మా దేశమునకై విజ్ఞాపన
ప్రార్థనా నాదు ప్రార్థనా – ఈ దేశ పౌరునిగా ప్రార్థనా

అనుపల్లవి : నా యేసయ్య కరుణించుమా నా దేశమును రక్షించుమా
మా యేసయ్య మన్నించుమా – మా దేశమును స్వస్థపరచుమయ్యా

1. అమరవీరుల త్యాగముపై – పొందిన స్వాతంత్ర్య దేశములో
ఆత్మ బంధకము తెంచను – పుణ్య రక్తము అవశ్యకము (2)
ఆ రక్తమే సిలువపై కార్చను – అరుదెంచితివా మా ఖండముపై (2)
సత్యమైన ప్రియ క్రీస్తువా – ఆత్మలో స్వతంత్ర్యమిమ్మయ్య (2) ॥ప్రా॥

2. ప్రేమించి మాకై పంపితివి – నీదు ఇద్దరు అపొస్తలులన్ (2)

తోమా బర్తీలొమయి – చేసిరిగా ప్రియ పరిచర్య (2)
ఈ నేలపై కార్చిన రక్తము – అవుతుందా వ్యర్ధము
కానియ్యకయ్యా వ్యర్ధము – కానియ్యకయ్యా నిరర్ధకము (2) ||ప్రా||

3. నీ ప్రేమచే బలవంతపడి – విలియంకేరి సమర్పణతో (2)
భార్య పిల్లలను కోల్పోయినను – కటిక పేదరిక మనుభవించిన (2)
ఈ దేశమునే తన దేశముగా ఎంచెనుగా అంతమువరకు
వేదగ్రంథముల్ అనువదించెగా – సంస్కరణలెన్నో చేసెనుగా ||ప్రా||

4. భారత పటమును చూపించి –బ్రదర్ భక్తసింగ్ నే పిలచితివే
నీదు చిత్తము లేఖనములపై – వేల సంఘముల స్థాపించే
ఈ ప్రార్థన విశ్వాస దర్శనము – అవుతుందా వ్యర్థము
కానియ్యకయ్యా వ్యర్థము – కానియ్యకయ్యా నిరర్ధకము . ||ప్రా||

Pall: Praardhanaa maadu praardhanaa-
maa desamunakai vignapana
Prardhanaa naadu praardhanaa
Ee desa pouruniga Prardhanaa

Anu Pallavi: Naa Yesayya karuninchuma -
Naa desamunu rakshinchuma
Maa Yesayya manninchuma -
Maa desamunu swasthaparachumayya

1. Amaraveerula thyagamupai
pondina swathanthrya desamulo
Aathma bandhakamu thenchanu -
Punya rakthamu awasyakamu (2)
Aa rakthame Siluvapai kaarchanu -
arudenchithivaa maa khandamupai
Satyamaina priya Kreesthuva-
Athmalo swaathanthryamimmayya ||Pra||

2. Preminchi maakai pampithivi -needu iddaru aposthalulan
Thoma, Barthalamayi - chesiriga priya paricharya (2)
Ee nelapai kaarchina rakthamu - avuthunda vardhamu
Kaaneeyakayya vyardhamu kaneeyyakayya nirandhakamu

3. Nee premache balavantha padi -
William Carey Samarpanatho (2)
Bhaarya pillalanu kolpoyinanu -
Katika pedarika manubhavinchina -2
Ee desamune thana desamugaa-yenchenuga
anthamu varaku
Vedagrandhamul anuvadinchega
Samskaranalenno chesenuga ॥Pra॥

4. Bharatha patamunu choopinchi
Brother Bhaktha singh ne pilachithive
Needu chithamu lekhanamulapai-
Vela Sanghamula sthaapinche
Ee praardhana viswaasa darsanamu - avuthunda vyardhamu
Kaaneeyyka Vyardhamu kaneeyya kayya nirandhakamu ॥Pra॥

**23**

పల్లవి : ఆరాధించెదను దేవా – ఆత్మతో సత్యముతో నా దేవా

1. పాపమునకు నే దాసుడనై – మరణమునకు నే పాత్రుడనై (2)
శాంతిలేని సమయములో వెదకి నను రక్షించితివి (2) ॥ఆరా॥

2. ఎన్నోమార్లు పడిపోయి – నీ ఆత్మను నేను ఆర్పితిని అయినను
ప్రధానయాజకునిగా – నాకై విజ్ఞాపన చేయుచుంటివి ॥ఆరా॥

3. కృంగినవేళ ఓదార్చి – నీ వాక్యముతో నన్ను బలపరచి
సంఘములోనికి సమకూర్చి నీరాకకై నన్ను సిద్ధపరచుచుంటివి ॥ఆరా॥

Pall: Aaraadhinchedanu Devaa-
Aathmatho Sathyamutho naa devaa

1. Paapamunaku ne daasudanai -
Maranamunaku ne paathrudanai (2)
Saanthileni samayamulo - vedaki nanu rakshinchithivi (2)

2. Enno maarlu padipoyi - nee aathmanu nenu aarpithini
Ayinanu pradhaana Yaajakuniga -
Naakai vignaapana cheyuchuntivi

3. Krungina vela odaarchi- nee vaakyamutho nannu balaparachi
Sanghamuloniki samakoorchi
Nee raakakai nannu siddhaparachuchuntivi

**24**

పల్లవి : ప్రభువా నన్ను కరుణించుమా – కృపతో రక్షించుమా
జన్మముతోనే పాపిని – పాపము వలన మరణం
నా పాపము నీ రక్తముతో – కడుగుము యేసయ్య
యేసే ప్రభువని ఒప్పుకొని – విశ్వసించుచున్నాను

1. ప్రభువా నన్ను మన్నించుమా – దయతో క్షమియించుమా
నీ రక్తముతో కడిగి – శుద్ధీకరించుమయా
నీ సన్నిధిలోనుండి – త్రోసివేయకుమా
నీ ఆత్మను నా నుండి – తీసివేయకుమా ॥ప్రభువా॥

2. ఉత్సాహ సంతోషముల్ నాకు వినిపించు
నీ రక్షణానందమును – మరల పుట్టించు
నా అంతరంగములో – స్థిరమనస్సు నిమ్ము
ఈ నా మొఱనాలించి – అంగీకరించుమయా ॥ప్రభువా॥

Pall: Prabhuvaa nannu karuninchuma
Krupatho rakshinchuma
Janmamuthone papini - paapamu valana maranam
Naa paapamu nee rakthamutho - kadugumu yesayya
Yese prabhuvani oppukoni - viswasinchuchunnaanu

2. Prabhuva nannu manninchuma-dayatho kshamiyinchuma
Nee rakthamutho kadigi - suddheekarinchumayya
Nee sannidhilonundi - throsiveyakumaa
Nee aathmanu naa nundi - theesiveyakuma ॥Pra॥

3. Vuthsaaha santhoshamul- naaku vinipinchu
Nee rakshananandamunu - marala puttinchu
Naa antharangamulo - sthira manassu nimmu
Ee naa moranaalinchi angeekarinchumaya ॥Pra॥

**25**

పల్లవి : తల్లిదండ్రులకన్న – బంధు మిత్రులకన్న
నా ప్రాణం కోసం ప్రాణం – పెట్టిన నేస్తం యేసయ్య (2)

1. నమ్ముకున్న వారే విడిచినా – నాఅన్నవారే మరచినా (2)
నమ్మకమైన స్నేహం – ఇది నా యేసు స్నేహం (2)
ప్రాణం పెట్టిన స్నేహం – ఇది నా యేసు స్నేహం (2) ॥తల్లి॥

2. ఆప్తులన్నవారే మరిచినా నాతోడ పుట్టినవారే విడిచిన (2)
శాశ్వతమైన స్నేహం – ఇది నా యేసు స్నేహం (2)
అంతములేని స్నేహం – నిరంతరముండే స్నేహం (2) ॥తల్లి॥

3. ఎన్నోమార్లు నే గాయపరచిన – నా దోషములచే దుఃఖపరచిన (2)
క్షమియించిన స్నేహం – ఇది నా యేసు స్నేహం (2)
జ్ఞాపకముంచుకొనని – దయగల యేసు స్నేహం (2) ॥తల్లి॥

4. లోక స్నేహం నన్ను వంచించిన– స్వార్థపరులె నన్ను నిందించిన (2)
స్వార్థం లేని స్నేహం – ఇది నా యేసు స్నేహం (2)
ఆపదలన్నిటిలో – నన్నాదుకొన్న నిజస్నేహం (2) ॥తల్లి॥

Pall: Thalli dandrula kanna - bandu mithrula kanna
Naa praanam kosam praanam pettina nestham Yesayya

1. Nammukunna vaare vidichinaa -naa annavaare marachinaa
Nammakamaina sneham-idi naa Yesu sneham (2)
Praanam pettina sneham - Idi naa Yesu sneham (2) ॥Thalli॥

2. Aapthulanna vaare marichina-naa thoda puttina
vaare vidichina
Saaswatha maina sneham - idi naa yesu sneham (2).
Anthamuleni sneham- nirantharamunde sneham (2)॥Thalli॥

3. Ennomaarlu ne gaaya parachina-naa doshamulache
dukhaparachina
Kshamiyinchina sneham - idi naa yesu sneham (2)
Gnaapakamunchukonani dayagala yesu sneham (2)॥Thalli॥

4. Lokasneham nannu vanchinchina-
Swaardha parule nannu nindinchina
Swaardham leni sneham-idi naa yesu sneham (2)
Aapada lannitilo - nannaadukonna nija sneham (2)॥Thalli॥

**26**

పల్లవి : మహాఘనుండా మహెూన్నతుండా సార్వభౌముడా ఆదిసంభూతుడా
అతికాంక్షణీయుడా - నిన్నే స్తుతియించెదా (2)

1. దాక్షిణ్య పూర్ణుడా - దీర్ఘశాంతుడా (2)
(అద్వితీయుడా, శ్రీమంతుడా, రాజుల రాజా ప్రభువుల ప్రభువా) (2)

2. సర్వసంపూర్ణుడా - సర్వకృపానిధి (2)
(నీతి సూర్యుడా, నిత్యనివాసి, ధవళ వర్ణుడా - రత్నవర్ణుడా) (2)

Pall: Mahaa ghanundaa mahonnathundaa saarva bhowmudaa
Aadi sambhoothuda athi kaankshaneeyuda
Ninne sthuthiyinchedaa (2)

1. Daakshinya Poornudaa - deerghasaanthudaa (2)
(Advitheeyudaa Sreemanthudaa, Raajula raajaa
Prabhuvula Prabhuvaa) (2) ॥Mahaa॥

2. Sarvasampoornudaa - sarva krupaanidhee (2)
(Neethi Sooryuda, nithyanivaasi dhavala varnudaa
Rathnavarnudaa (2) ॥Mahaa॥

**27**

పల్లవి : శరణం శరణం ప్రభు యేసునామం హరణం హరణం
సర్వపాప హరణం స్మరణం స్మరణం ప్రభు యేసు నామం
హరణం హరణం సర్వశాప హరణం

1. ప్రభు యేసు నామములో ముక్తి-ప్రభుయేసు నామములో శక్తి
ప్రభుయేసు నామములో శాంతి- ప్రభుయేసు నామములో స్వస్థత (2)

2. ప్రభుయేసు రక్తములో జయము-ప్రభుయేసు రక్తములో శుద్ధి
ప్రభుయేసు రక్తములో విమోచన - ప్రభుయేసు రక్తములో విడుదల (2)

3. ప్రభుయేసు క్రీస్తే మార్గం - ప్రభుయేసు క్రీస్తే సత్యం
ప్రభుయేసు క్రీస్తే జీవం - ప్రభుయేసు క్రీస్తే గమ్యం (2)

Pall: Saranam Saranam Prabhu yesu naamam
Haranam sarva paapa haranam smaranam smaranam
Prabhu yesu naamam haranam haranam Sarvashapa haranam

1. Prabhu yesu naamamulo mukthi -
Prabhu yesu naamamulo sakthi

Prabhu yesu naamamulo saanthi-
Prabhu yesu naamamulo swasthatha
Prabhu yesu Rakthamulojayamu -
Prabhu yesu Rakthamulo suddhi
Prabhuyesu rakthamulo vimochana-
Prabhu yesu rakthamulo vidudala (2)

3. Prabhu Yesu Kreeste margam  Prabhu Yesu Kreeste satyam
Prabhu yesu kreesthe jeevam
Prabhu Yesu Kreeste gamyam (2)

**28**

పల్లవి : ఇంటిపైన స్టారు – ఇంటిలోన బారు .
(ఇదికానే కాదు – నిజ క్రిస్మస్ పండుగ)
(నీ హృదిలో ప్రభుయేసు జన్మిస్తేనే
(అప్పుడే అవుతుంది – నిజ క్రిస్మస్ పండగ)

1. దేవుడే మానవునిగా వచ్చిన వేళ –
సత్రమే రక్షకుని త్రోసిన వేళ పశువుల పాక ప్రభుని చేర్చుకోగా –
పుణ్యక్షేత్రముగా మారిన వేళ ఈ క్రిస్మస్ వేళ
నీవు క్రీస్తుని త్రోసివేసే సత్రమా? లేదా కిస్మస్ వేళ
నీవు క్రీస్తుని చేర్చుకొనే పాకవా ? నేడే రక్షకుని చేర్చుకో
(అప్పుడే–అంబరాన్ని అంటుతుంది సంబరం) (2) ॥ఇంట॥

2. తూర్పు జ్ఞానులు వెదకిన వేళ – తారయే రక్షకుని చూపిన వేళ
రాజగు హేరోదు వణికిన వేళ – యేసునే హాని చేయ జూచిన వేళ
ఈ క్రిస్మస్ వేళ నీవు క్రీస్తుని పూజించే జ్ఞానివా ? లేదా కిస్మస్ వేళ
నీవు క్రీస్తుని హాని చేసే రాజువా ? నేడే రక్షకుని కలుసుకో
(అప్పుడే–అంబరాన్ని అంటుతుంది సంబరం) (2) ॥ఇంట॥

Pall: Inti paina staaru-intilona baaru
(Idi kaane kaadu nija Krismas Panduga)
(Nee hrudilo Prabhu yesu janmisthene) 2
(Appude avuthundi - nija chrismas Panduga)

1. Devude maanavuniga vachchina velaa
Sathrame rakshakuni throsina vela

Pasuvulapaaka Prabhuni cherchukoga-
Punya kshethramuga maarina vela
Ee chrismas velaa neevue Kreesttuni
throsivese satramaa?
ledaa krismas velaa neevu kreesthuni cherchukone paakavaa
Nede rakshakuni cherchuko
(Appude ambaraanni antuthundi sambaram (2) ॥Inti॥

2. Thoorpu gnaanulu vedakina velaa -
Thaaraye rakshakuni choopina velaa
Raajagu Herodu vanikina vela
Yesune haani cheya joochina velaa
Ea Krismas velaa neevu kreesthuni poojinche gnanivaa?
Ledaa Krismas velaa neevu kreesthuni haani chese raajuvaa?
Nede rakshakuni Kalusuko
(Appude ambaraanni antuthundi sambaram (2) ॥Inti॥

**29**

పల్లవి : కాదని వెళ్ళకుమా – కరుణామయుని పిలుపున్
విడనాడి వెళ్ళకుమా – వాత్సల్యపూర్ణుని పిలుపున్ (2)

1. కారుచున్న క్రీస్తుని రక్తము ఏరులై పారెగా
ఎంతటి పాపినైనను శుద్ధుని చేయునుగా
వద్దని త్రోసెదవా – వేరొక తరుణము ఉన్నదని ఆలోచించుము
ఇకనైనా ఇది కడసారి పిలుపేమో? (2) ఇది కడసారి పిలుపేమో? (2)

2. కృపా ద్వారము మూయకమునుపే తెరువుము నీహృది తలుపే
కంఠమున ఊపిరాగకమునుపే నేడే మరలుము ప్రభుకడకే
ఇంత గొప్ప రక్షణను నీవు నిర్లక్ష్యము చేయుదువా
ఆలోచించుమ ఇకనైనా ఇది కడసారి పిలుపేమో ? (2)
ఇది కడసారి పిలుపేమో? (2)

Pall: Kaadani vellakumaa karunaa mayuni pilupun
Vidanaadi vellakumaa-vaatsalya poornuni pilupun (2)

1. Kaaruchunna kreesthuni rakthamu aerulai paregaa
Aenthati paapi nainanu suddhuni cheyunuga

Vaddani throsedavaa - veroka tharunamu vunnadani
Aalochinchuma ikanaina idi kadasaari pilupemo ? (2)
Idi kadasaari pilupemo (2). ॥Kadani॥

2. Krupaa dwaaramu mooyaka munupe
theruvumu nee hrudi talupe,
Kanttamuna oopiraagaka munupe
nede maralumu prabhu kadake
Intha goppa rakshananu neevu nirlakshamu cheyuduva
alochinchuma ikanaina idi kadasaari pilupemo? (2)
Idi kadasaari pilupemo ? (2) ॥Kadani॥

**30**

పల్లవి : మేము యెహోవాను సేవించెదం
సజీవ యాగముగా – ప్రభునే సేవించెదం
నేనును నా యింటివారందరు – మాదు తుదిశ్వాస వరకు
ప్రభునే సేవించెదం మేము యెహోవాను సేవించెదం

1. మాదు రక్షణకై చేసిన – నీదు ప్రాణ త్యాగముకై
ఎన్ని తరములు సేవించినా – తీరునా
ఈ ఋణము ప్రీతికరముగా సేవింపన్
మాదు సేవను గైకొనుమా! (2) ॥మేము॥

2. నన్ను నేను ఉపేక్షించి – నాదు సిలువను మోసుకొని
నాదు సమస్తము నీ పనిలో – పానార్పణముగా
పోసి పరిశుద్ధముగా ప్రతిష్ఠిత పాత్రగా – నిన్నే సేవింప నేర్పుమా (2)

3. భూమి మీద ప్రతిఫలమున్ – అపేక్షించక సేవింపన్
తండ్రి చిత్తము ప్రతి పనిలో – సంపూర్ణముగా చేసి
నాదు పరుగున్ కడతేర్చి – నిన్నే ఘనపరచ నేర్పుమా (2) ॥మేము॥

Pall: Memu yehovaanu sevinchedam-
Sajeeva yaagamugaa - Prabhune sevinchedam
Nenunu naa yinti vaarandaru-
Maadu thudi swaasa varaku- prabhune sevinchedam
Memu yehovaanu sevinchedam.

1. Maadu rakshanakai chesina-
Needu praana thyaagamukai

Yenni tharamulu sevinchina theerunaa ee runamu
Preethikaramuga sevimpan-maadu sevanu gaikonumaa

2. Nannu nenu vupekshinchi -naadu siluvanu mosukoni
Naadu samasthamu nee panilo - paanaarpanamuga posi
Parishuddhamugaa prathistitha paatraga-
ninne sevimpa nerpumaa

3. Bhoomi meeda prathiphalamun apaekshinchaka sevimpan
Thandri chithamu prathi panilo - sampoornamuga chesi
Naadu parugun kada therchi-ninne ghanaparacha nerpuma

**31**

పల్లవి : మనస్సున వేదన ఉప్పెనై రేగెనా
మనస్సులో నెమ్మది ఛిద్రమై పోయెనా
శోకమే దిగమ్రింగినా హృదయపు ఆవేదనా
బాధల మాటునా – యాత్ర కీర్తన

అ.పల్లవి : గాయమును మాన్పుమా – గాయపడిన యేసయ్యా
ఆదరించగా రావా – ఆదరణకర్త దేవా (ప్రియ ఆదరణ కర్త దేవా) (2)

1. విస్తారమైన భారముచే – మనస్సంత కృంగెనెగా
బ్రతుకుదుము అన్న నిరీక్షణ – కోల్పోయి ఉండగా
మృతులను లేపు దేవునియందే – మాదు నిరీక్షణ
నా విమోచకుండు సజీవుడు – లేవనెత్తి మమ్ము బలపరచున్ (2)

2. అసూయతో నన్ను ద్వేషించి – చేయని నేరమునే మోపి
అన్ని విధాల అంతము చేయ – నరమాత్రులెందరో యత్నించగా
యుద్ధము నాది ఊరకుండుడి అనుమతించినది నేనేయని
యుద్ధ శూరుడా యేసయ్య – శౌర్యముతో నన్ను నింపుమయ్యా (2)

3. కడదాక నీ తోనే యని – వెన్నంటే నీతో ఉంటానని
ఎంతగానో నన్ను నమ్మించి – వెన్ను పోటునే పొడిచారే
మారే మనిషిని నమ్ముటకంటే – యెహొవా నాశ్రయించుటే మేలు
మార్పు చెందని యేసయ్య – మాన్పుమయా ఈ గాయమును (2)

4. నిన్నే ప్రేమిస్తున్నానని – మనస్సంత నీవేనని
చివరికి ఒంటరిగ చేసి – తీరని గాయమే రేపినా
నన్ను నన్నుగా ప్రేమిస్తూ శాశ్వత ప్రేమతో స్నేహించే
ప్రేమ స్వరూపి యేసయ్యా – మాన్పుమయా ఈ గాయమును (2)

Pall: Manassuna vedana vuppenai regenaa
Manasulo nemmadi chchidramai poyenaa
Sokame digamringina hrudayapu aavedanaa
Baadhala maatunaa-yaathra keerthana

Anu Pallavi: Gaayamunu maanpumaa gaaya padina yesayya
Aadarinchaga raavaa-aadarana kartha devaa
Priya aadharana kartha devaa (2)

1. Visthaaramaina bhaaramuche -manasantha krungenegaa
Brathukudumu anna nireekshana. kolpoyi vundagaa
Mruthulanu lepu devuniyande - maadu nireekshanaa
Naa Vimochakundu Sajeevudu
Levanetthi mamu bala parachun

2. Asooyatho nannu dweshinchi-cheyani neramune mopi
Annividhaala anthamu cheya
naramaathrulendaro yathninchaga
Yuddhamu naadi oorakundudi - anumathinchinadi nene yani -
Yuddhasooruda Yesayyaa souryamutho
nannu nimpumayya(z)

3. Kadadaakaa neethone yani vennante neetho vuntaanani
Yenthagaano nannu namminchi-vennupotune podichaare
Maare manishini nammuta kante
Yehova naasrayinchute melu
Maarpu chendani yesayya - maanpumaya ee gaayamunu (2)

4. Ninne premisthunnaanani - manasanthaa neevenani
chivariki ontarigaa chesi theeranigaayame repina
Nannu nannuga premisthu - saaswathaprematho snehinche
Prema swaroopi yesayya - maanpumayaa ee gaayamunu (2)

**32**

పల్లవి : త్రిత్వములో ఉన్నది ఐక్యతా మాలోనే ఐక్యత కరువాయెగా
కుమ్మరించుము నీదు ఆత్మను (మాలో కలిగించుమైక్యతా) (2)

అ.పల్లవి : ఒక్కడే దేవుడు, ఒక్కటే విశ్వాసము,
ఒక్కటే బాప్తిస్మము, ఒక్కటే సంఘము
ఒక్కటే ధ్యేయము – అది నీ మహిమే,

ఒక్కటే గమ్యము – అది పరలోకము
క్రీస్తు రక్తపు బంధువులుగా ముమ్మాటికి
మేమొక్కటే– చేయుము మమ్ము ఒక్కటే

1. త్రిత్వైక్యము వలే మేమును ఏకమై ఉండవలెనని ఆశించి
ఎవనికి ఇవ్వని – నీదు మహిమకై – మా ఐక్యతకై త్యజించితివే
మాదు అహమును – నీదు మహిమకై – త్యజించ నేర్పుమా .
సంఘమైక్యతతో ఆడకుండా – నీదు భయముతో నింపుమా

2. సహోదరులు ఐక్యత కలిగి ఉండుటయెంతో మనోహరము
క్రీస్తుని మనస్సుతో – క్షమించి మరచి – సహించుట మాకు నేర్పుమా
సమస్త – పాపములను కప్పివేసే – ప్రేమతో నింపుమా
నాదు స్వార్థముకై నీదు దేహమున్ – చీల్చకుండా చేయుమా

Pall: Thrithwamulo vunnadi aikyathaa
Maalone aikyatha karuvaayegaa
Kummarinchuma needu aathmanu
(Maalo kaliginchu maikyathaa) (2)

Anu pallavi: Okkade devudu Okkate Viswaasamu
Okkate baapthismamu - Okkate Sanghammu
Okkate dhyeyamu adi nee mahime
Okkate gamyamu - adi paralokamu
Kreesthu rakthapu bandhuvuluga mummatiki
memokkate - cheyumu mammu okkate

1. Thrithvaikyamu vale memunu yekamai
Vundavalenani aasinchi
Yevaniki ivvani needu mahimanu
maa aikyathakai thyajinchithive
Maadu ahamunu needu mahimakai thyajincha nerpumaa
Sanghamaikyathatho aadakunda-
Needu bhayamutho nimpumaa

2. Sahodarulu aikyatha kaligi - vunduta yentho manoharamu
Kreesthuni manassutho - kshaminchi
marachi sahinchuta maaku nerpuma
Samastha paapamulanu kappi vese prematho nimpuma
Naadu swaardhamukai needu dehamun
cheelchakunda cheyamaa

**33**

పల్లవి : నీ పాదాల చెంతనే దేవా - నేర్చుకుందును జీవిత పాఠాలను
నీ జీవాలయములోనే దేవా - (నీ జీవపు మాటలు నే విందును) 2

1. యేసుని తప్ప ఎవరిని చూడని -2 రూపాంతర అనుభవ మీయుమా
(నీ తేజో మహిమతో నింపుమా) - 2

2. మోడుబారిన జీవితమున్ -2 నీ సమృద్ధి జీవముతో నింపుమా
(నీ జీవజల నదులు ప్రవహింపుమా) 2

3. ఎండిపోయిన ఎముకలను -2 మహా సైన్యము వలే మార్చుమా
(నీ మాట మాత్రమే సెలవియ్యుమా) 2

Pall: Nee paadaala chenthane devaa-
Nerchukundunu jeevitha paataalanu
Nee Jeevaalayamulone devaa -
(Nee jeevapu maatalu nevindunu)

1. Yesuni thappa yevarini choodani - 2
Roopaanthara anubhava meeyumaa
(nee thejo mahimatho nimpumaa) -2

2. Modubaarina jeevithamun -2
Nee samruddhi jeevamutho nimpumaa
(nee jeevajala nadhulu pravahimpuma) 2

3. Yendipoyina yemukalanu - 2
mahaa sainyamuvale maarchumaa
(nee maata maathrame selaviyyumaa) - 2

**34**

పల్లవి : విత్తనం విరుగకపోతే - ఫలించునా -2
కష్టాలే లేకపోతే - కిరీటమే వచ్చునా

అను పల్లవి : శ్రమలే నా అతిశయం శ్రమలోనే ఆనందం
శ్రమలయందే ఉత్సాహం - విశ్వాసమే నా బలం

1. పోరాటం దేవునిదైతే - నాకేల ఆరాటం -2
విశ్వసించి నిలుచుంటేనే - ఇస్తాడు రాజ్య (విజయ) కిరీటం
గొల్యాతును పుట్టించినదే - దావీదును హెచ్చించుటకే -2
కిరీటం కావాలంటే - గొల్యాతులు రావొద్దా? -2 ॥శ్రమలే॥

2. సేవించే మహా దేవుడు - రక్షించక మానునా - 2
రక్షించక పోయిన సేవించుట మానము
ఇటువంటి విశ్వాసమే - తండ్రినే తాకునే -2
అగ్నిలో ప్రభువేరాగా - ఆరాధన ఆగునా
(ఏదైన హాని చేయునా) - 2 ॥శ్రమలే॥

Pall: Vittanam virungakapothe - phalinchunaa-2
Kashtaale lekapothe - kireetame vachchunaa

A. Pallavi: Sramale - naa athisayam - sramalone aanandam
Sramalayande vuthsaaham - viswaasame naabalam

1. Poratam devunidaithe-naakela aaraatam-2.
Viswasinchi niluchuntene - isthaadu raajya (vijaya) kireetam
Golyaathunu puttinchinadi - daaveedunu hechchinchutake
Kireetam kaavaalante - golyathulu raavodda 2 ॥Sramale॥

2. Sevinche maha devudu rakshinchuta maanunaa-2
Rakshinchaka poyina - sevinchuta maanamu
Ituvanti viswaasame - thandrine thaakune-2
Agnilo prabhuve raagaa aradhana agunaa
(yedainaa hani cheyunaa) -2 ॥Sramale॥

**35**

పల్లవి: ఒంటరిగానే వచ్చాను - ఒంటరిగానే వెళతాను
జనన మరణ మధ్యలో ఊగిసలాట ఈ జీవన యాత్ర

అను పల్లవి: ప్రభుయేసే నా బలం ప్రభుయేసే -
నా జయం ప్రభుయేసే సజీవుడు - (అతడున్నాడు ఇది చాలును) 2

1. విసిగి వేసారిన - చితికి చేరువైన
బ్రతుకు నావ భారమై - మునిగిపోసాగెనా
నా ఆత్మకు లంగరుగా - యేసులో నిరీక్షణ ఏనాడు సిగ్గుపరచదు
ఓ నాదు ప్రాణమా ॥ప్రభు॥

2. వ్యక్తులే మారిన విరక్తికి చేరిన - నిరాశల వలయంలో
నీరసించిపోయిన ఎన్నడు మారని ప్రభువేగ నా బలం
నిశ్చింతగా ఉండుమా ఓ నాదు ప్రాణమా ॥ప్రభు॥

3. అసూయలే రేగగా - నమ్మకాలే చీలగా - మనుజులే మారగా
ఒంటరినే చేయగా ఎన్నడూ విడువని - ఎన్నడూ ఎడబాయని
ప్రభువే నాకుండగా - ఎందుకీతొందర? ॥ప్రభు॥

Pall: Ontarigaane vachchaanu - Ontarigaane velathaanu
Janana marana madhyalo voogisalaata ee jeevana yaatra

Anu Pallavi: Prabhu yese naa balam
Prabhu yese naa jayam Prabhu yese Sajeevudu-
(athadunnaadu idi chaalunu) -2

1. Visigi vesaarina - chithiki cheruvaina
brathuku naava bhaaramai munigiposaagena
Naa aathmaku langarugaa yesulo nireekshanaa
ye naadu siggu parachadu o naadu praanama

2. Vyakthule maarina virakthiki cherina-
Niraasala valayamlo neerasinchi poyina
Yennadu maarani prabhuvega naa balam-
Nischinthaga undumaa o naadu pranama

3. Asooyale regaga-nammakaale cheelagaa
manujule maaragaa ontarine cheyaga
Yennadu vudavani - yennadu yedabaayani -
Prabhuve naakundaga endukee thondara?..

**36**

పల్లవి : ఆరాధనా ఆరాధన ఆరాధన ప్రియమైన – యేసునకే
పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు అని కొనియాడెదన్

1. ఆపాద మస్తకము స్వస్థతే లేని నన్ను –2
ఎంతగానో ప్రేమించి పాణమే ఇచ్చావు
వ్యనసాక్రాంతుడవై నీ సొగసును ఇచ్చావు – 2
నా ప్రియుడు నా వాడు నేనతని దానను – 2 ॥ఆరాధనా॥

2. అపవిత్రమైన ఈ నాదు పెదవులతో
పరిశుద్ధనామమును ఉచ్ఛరించనర్హుడనా
నీ నీతి నమ్మకత్వమే కార్చిన రక్తమే – 2
అర్హత నిచ్చిన నా యాజక స్తోత్రము –2 ॥ఆరాధనా॥

3. నా భక్తికాదు నా క్రియలు కావు కేవలము నీ నీతినే ఆరోపించినావు
నేనేమైయున్నానో నీ కృపవలనే ప్రభువా – 2
నాకున్న వన్నియు నీ దానములే తండ్రీ –2 ॥ఆరాధనా॥

Pall: Aaraadhanaa aaraadhanaa aaraadhanaa
Priyamaina yesunake
Parishuddhudoo parishuddhudoo parishuddhudoo
ani koniyadedan

1. Aapaadamasthakamu swasthathe leni nannu
Yentagaano preminchi praaname ichchaavu
Vyasanaa kraanthudavai nee sogasunu Ichchaavu-2
Naa priyudu naa vaadu nenathani daananu 2

2. Apavithramaina ee naadu pedavulatho
Parishuddha naamamunu vuchcharincha narhudanaa
Nee neethi nammakathwame kaarchina Rakthame-2
Arhatha nichchina naa yaajaka sthothramu - 2

3. Naa bhakthi kaadu naa kriyalu kaavu
Kevalamu nee neethine aaropinchinaavu
Nenemai yunnaano nee krupa valane prabhuvaa-2
Naa kunna vanniyu nee daanamule thandri -2

**37**

పల్లవి : సంవత్సరములు జరుగుచుండగా
నీదు కార్యము నూతనపరచుము
కనుపాప వలె కాపాడి నూతన వత్సరమిచ్చావు
యేసు ప్రభువా స్తోత్రము

1. మేము మారినను మాట తప్పిననూ
మాట తప్పని దేవా మారని యెహోవా
అందుకే నే లయము కాలేదు అందుకో మా స్తుతి అర్పణ ॥సంవ॥

2. ఎన్ని కీడులను మేము చేసినను అన్ని మేలులను చేయుచున్నావు
సంవత్సరమను దయాకిరీటము ధరింపచేసావు ॥సంవ॥

3. ఎబినేజరువై సహాయము చేసావు ఇమ్మానుయేలువై తోడుగ ఉన్నావు
యెహోవా యీరే వలె మమ్ము చూచుకుంటావు ॥సంవ॥

Pall: Samvathsaramulu jarugu chundagaa
Needu kaaryamu noothana parachumu
Kanupaapa vale kaapaadi-2
Noothana vathsara michchaavu
Yesu prabhuvaa sthothramu - 2

1. Memu maarinanoo maata thappinanoo
Maata thappani deva maarani yehova
Anduke ne layamu kaaledu anduko maa sthuthi arpana
2. Yenni keedulanoo memu chesinanoo
Anni melulanu cheyuchunnaavu
Samvathsaramanu dayaa kireetamu dharimpa chesavu
3. Ebinezeruvai sahaayamu chesaavu
Immanuyeluvai thoduga vunnaavu
Yehova eere vale mammu choochukuntaavu

**38**

పల్లవి : ఉత్తమ నాయకులం – యేసుని సేవకులం
దాసుని హృదయముతో – (ప్రేమ విప్లవ కారులం) – 2.
1. యేసే మా మాదిరి – ఉత్తమోత్తమ నాయకుడు –2
దాసుని రూపం దాల్చిన వాడే – గొప్ప నాయకుడు – 2 ॥ఉత్తమ॥
2. అసూయ పరుల విమర్శల – పెడచెవిపెట్టె దావీదులా – 2
చెదరని వాడే చరిత్రలో – మహా నాయకుడు – 2 ॥ఉత్తమ॥
3. దేవుని మాటపై నమ్మికతో – సంద్రముపై తన అడుగులను –2
పేతురు వలెనే ధైర్యముతో – వేసే వాడే నాయకుడు –2 ॥ఉత్తమ॥
4. పౌలు వలె గురి కలిగి పోరాడే వాడే నాయకుడు –2
శరీరమున్ నలగగొట్టుటకు తెగించువాడే నాయకుడు –2 ॥ఉత్తమ॥
5. మోషే వలెనే సాత్వికముతో – భరించువాడే నాయకుడు
భూలోకమును స్వతంత్రించుకొని నాయకులై ఏలుదురు – 2 ॥ఉత్తమ॥

Pall: Vutthama naayakulam - Yesuni Sewakulam
Daasuni hrudayamutho - (Prema Viplava Kaarulam)-2
1. Yese maa maadiri - vuthamothama naayakudu -2
Daasuni roopam daalchina vaade- goppa naayakudu -2
2. Asooyaparula vimarsala - peda chevi pette daaveedula -2
Chedarani vaade charithralo - maha naayakudu -2
3. Devuni maatapai nammikatho-
Sandramu pai thana adugulanu
Peturu valene dhairyamutho - vese vaade naayakudu
4. Paulu vale guri kalligi Poraade vaade naayakudu -2

Sareeramun naluga gottutaku-theginchuvaade naayakudu -2
5. Moshe valene saathveekamutho bharinchuvaade naayakudu
Bhoolokamunu swathanthrinchukoni naayakulai yeluduru

**39**

1. మారిపోతున్న రోజులు మారిపోతున్న సంవత్సరం
మారనిది ఒక్కడే - అతడే యెహొవా దేవుడు - 2

అందుకే మేము లయము కాలేదు అందుకో మా స్తుతి ఆరాధనా - 2
మార్పు చెందని దేవా మారని మా యెహొవా - ప్రభువా

2. మారిపోతున్న ప్రేమలు - పారిపోతున్న మనుజులు -2
మారనిది ఒక్కటే - అదియే క్రీస్తు ప్రేమ
3. మారుతున్న ఈ ప్రపంచము - మారిపోతున్న స్థితులు
మారనిది ఒక్కటే - అదియే ప్రభుని వాగ్దానము

Pall: 1. Maari pothunna rojulu - maari pothunna samvathsaaram
Maaranidi okkade - athade yehovaa devudu-2
1. Anduke memu layamu kaaledu anduko
Maa Sthuthi aaraadhana-2
Maarpu chendani deva -maarani ma yehova-Prabhuva
2. Maari pothunna premalu - paari pothunna manujulu-2
Maaranidi okkate - adiye Kreesthu prema
3. Maaruthunna ee prapanchamu-maari pothunna sthithulu
Maaranidi okkate - adiye prabhuni vaagdaanamu

**40**

విడువను దేవా నా యేసయ్యా - నన్ను దీవించువరకు -2
మార్చుము దేవా ఈ అనుభవము - పెనుయేలు అనుభూతిగా
1. నీవు రానిచో నేవెళ్ళెదనా - నీవు రానిచో నే వెళ్ళెదనా
ఇమ్మానుయేలు దేవా - నన్ను దాటి వెళ్ళకు ప్రభువా ॥విడు॥
2. బంధకములో ఉన్నా నయ్యా - యత్నించి ఓడితిని -2
నిజ స్వాతంత్రమునిచ్చే దేవా సంపూర్ణ విడుదల దయచేయుమా ॥విడు॥
3. నాదు సామర్థ్యములను నమ్ముకొని - పారిపోయి అలసితిని
మండుచున్న పొదనుండి - నీ మాటతో నన్ను స్థిరపరచుమా ॥విడు॥

4. భీకరమైన సంవత్సరంబున - పొడిగించావు మా ఆయువు - 2
ఇకనైన ఫలియింప చేయుమా - నీదు మహిమకై స్థిరపరచుమా
5. ఆశీర్వాదములకై పరుగెత్తినా - మోసపోయిన యాకోబును
పశ్చాత్తాపముతో రాగా నను ఇశ్రాయేలుగ మార్చుమా ॥విడు॥

Pall: Viduvanu devaa naa Yesayya-nannu deevinchuvaraku
Maarchumu deva ee anubhavamun
Penuyelu anubhoothigaa
1. Neevu raanicho ne velledana-neevu ranicho ne velledana
Immanuyelu devaa nannu daati vellaku Prabhuva ॥Vidu॥
2. Bandhakamulalo vunnaanayya - Yathninchi vodithini -2
Nija Swathanthramu nichche devaa
Sampoorna vidudala dayacheyumaa ॥Vidu॥
3. Naadu saamardhyamulanu nammukoni
paari poyi alasitini
Manduchunna podanundi nee maatatho
Nannu Sthiraparachuma ॥Vidu॥
4. Bheekaramaina samvathsarambuna
podiginchaavu maa ayuvu ikanaina phaliyimpa cheyuma-
Needu mahimakai sthiraparachuma ॥Vidu॥
5. Aaseervaddamulakai parugethina mosapoyina yaakobunu
Paschahatthaapamutho raaga nanu Israyeluga maarchuma

**41**

పల్లవి. ఈ వ్యాధి బాధలో ప్రార్థించుచున్నామయ్యా
నీవే నా దుర్గము నీవే నా ధైర్యము
అ. పల్లవి. నీవే నా ఔషధం - నీరక్తమే ఔషధం
నీ రెక్కల చాటునా నేను దాగెదా -2
1. శ్వాసే భారమై - ఏమౌతుందో యని
లోయలో భీతిల్లగ - మాతో ఉన్నావని -2
నీ స్పర్శే చాలునయ్య (నన్ను) బ్రతికింప చేయునయ్యా -2 ॥నీవే॥
2. బలమే క్షీణమై - నీరసమౌతుండగా
ఈ స్థితిలో క్రీస్తుశక్తి - పరిపూర్ణ మౌతుందని - 2
నీ కృపయే చాలునయ్య (నన్ను) బలమొందజేయునయా -2 ॥నీవే॥

3. ఈ వ్యాధి తీవ్రమై – ఏమౌతుందోయని
నా కాల గతులన్నియు నీదు వశమేయని –2
నీ సంకల్పము మారదు –ఇది యే నా ధైర్యము –2 ॥నీవే॥
4. నీవాసించినా ఫలము – ఇంకా ఫలియించలేదని
ఖిన్నుడనై చేయు ఈ ప్రార్ధన –దయతో మన్నించుమా
‘ ఒక్క అవకాశమిచ్చి పొడిగించిన ఈ శేషజీవితము నీ కొరకే ॥నీవే॥

Pall: Ee Vyaadhi baadhalo praardhinchuchunnamayya
Neeve naa durgamu neeve naa dhairyamu
Anu pallavi: Neeve naa aushadham-nee rakthame aushadham
Nee rekkala chaatunaa nenu dagedaa-2
1. Swaase bhaaramai - yemouthundoyani -2
Loyalo bheethillaga - maatho vunnavanee
Nee sparse chaalunayya (nannu) brathikimpa Cheyunayya
2. Balame ksheenamai - neerasa mouthundaga
Eesthithilo kreesthu sakthi paripoorna mouthundani -2
Nee krupaye Chaalunayya (nannu) balamondajeyunaya -2
3. Ee vyaadhi theevramai - yemouthundoyani
Naa kaalagathulanniyu needu vasameyani-2
Nee sankalpamu maaradu - idiye naa dhairyamu -2
4. Neevaasinchinaa phalamu - inkaa phaliyincha ledani
Khinnudanai cheyu ee praardhana-dayatho manninchuma-2
Ookka awakaasa michi podiginchina-
Ee sesha jeevithamu nee korake

**42**

పల్లవి : పరమ కుమ్మరి నేను మంటిపాత్రను
నీదు సారూప్యములో నన్ను మలచుము
అను పల్లవి: నీ చిత్తమే సిద్ధించు గాక నీదు సంకల్పముల్ నెరవేర్చుమా
విరిగి నలిగినా మంటి పాత్రయే నీకు ఇష్టమైన బలియాగము
విరిగి నలిగినా మంటి పాత్రను విడనాడలేవనే ఈ ప్రార్ధన
1. స్వబుద్ధిని ఆధారము చేసికొని ఎన్నడూ నష్టపడకుండను కాపాడుమా
అనుమతిచిత్తమును ఎన్నడూ చేయక సంపూర్ణ చిత్తమునే చేయ నేర్పుమా
2. తీర్పుదినమందున అగ్ని పరీక్షలో నాదు ప్రతిపనీ నిలుచునట్లుగా
ప్రతివిషయమందునా నీచిత్తము చేయుట
నాకు నేర్పించుమా సార్వభౌముడా

Pall: Parama kummaree nenu manti paathranu
Needu Saaroopyamulo nannu malachumu
Anu pall: Nee Chitthame siddhinchu gaakaa
Needu sankalpamul neraverchuma
Virigi naliginaa manti paathraye
neeku yishtamaina bali yaagamu
Virigi naligina manti paathranu
Vida naada levane ee praardhana ॥Parama॥

1. Swabuddhini aadhaaramu chesukuni yennadu
Nashta padakundanu kaapaaduma
Anumathi chitthamunu yennadoo cheyaka
Sampoorna chitthamune cheya nerpuma ॥Parama॥

2. Theerpu dinamanduna agni pareekshalo
Naadu prathe panee niluchunatluga
Prathi vishaya manduna nee chitthamu cheyuta
Naaku nerpinchuma saarvabhoumuda ॥Parama॥

**43**

పల్లవి. కాపరివై మమ్ము నడిపించావు – బాధలనిటిలో ఓదార్చి
ఆత్మచే మమ్ము నడిపించావు – సమృద్ధి జీవములో
ఈ దినమందు నీ సన్నిధిలో – వందనంబొనర్తుమో మా ప్రభో
సంఘముగా మా ఈ స్తుతి – నీ పాదముల చెంతనే

అను పల్లవి. ఆరాధనా నీకే ఆరాధనా మహిమ ప్రభావ
(మా యేసు ప్రభువా) 2

1. భారమైన ఈ యాత్రను నడువలేమనగా
మా వెన్ను తట్టి నీ చేతపట్టి – నడిపించావు నేటివరకు ఎబినేజరై

2. కార్యమల్పమై ఉండగా – తృణీకరించినవాడెవడు
ఈ మందిర పునాది వేసిన – జెరుబ్బాబేలు నీదు చేతులే ముగించును

3. మా శక్తి చూచి పరిచర్య ఒత్తిడి – భరించలేమని కృశించగా
మా శక్తి బలము చేత కాదని – జరిగించావు కేవలము నీఆత్మతో

4. ప్రతికూలమైన తుఫానులో కలవరము చెందగా
వాగ్దానం ఇచ్చి పిలచినవాడు – నమ్మదగిన ఆ దేవుడే

మమ్ము నడిపించును

5. మా తృష్ణ కొలది నీ మందిరా తేజో మహిమతోడ
సంతృప్తి పరచి పోషించితివి సమృద్ధియైన నీదు వాక్యపు మన్నాతో

Pall: Kaaparivai mamu nadipinchaavu -
Baadhalannitilo odaarchi
Aathmatho mammu nadipinchaavu samruddhi jeevamulo
Ee dhinamandhu nee sannidhilo -
vandanambonartumo Maa prabho
Sanghamuga maa ee sthuthi- nee paadamula chenthane

Anu pallavi: Aaraadhana neeke aaraadhanaa
Mahima prabhaava maa yesu prabhuva -2

1. Bhaaramaina ee yaathranu naduva lemanagaa
Maa vennu thatti nee chetha patti nadipinchaavu
neti varaku ebinejaruvai ॥Aaraa॥

2. Kaaryamu alpamai vundagaa -thruneekarinchina vaadevadu
Ee mandira punaadi vesina jerubbabelu
Needu chethule muginchunu ॥Aaraa॥

3. Maa sakthi choosi paricherya otthidi bharinchalemani krushinchaga
Maa sakthi balamu chetha kaadani jariginchaavu kevalamu
nee aathmatho ॥Aaraa॥

4. Prathi Koolamaina thuphaanulo kalavaramu chendagaa
vaagdaanamichchi pilichinavaadu nammadagina
aa devude mammu nadipinchunu ॥Aaraa॥

5. Maa thrushna koladi nee mandiraa thejo mahima thoda
Samthrupthi parachi poshinchithivi
samruddhi aina needu vaakyapu mannaatho ॥Aaraa॥

**44**

పల్లవి: నా ప్రాణమ యెహోవను సన్నుతించుమా
ఆయన చేసిన ఉపకారములలో దేనిని నీవు మరువకుమా

అను పల్లవి: ఆరాధనా స్తుతి ఆరాధన – ఆత్మతోను సత్యముతోను
తనివితీర నిన్ను స్తుతియించెదా

1. ఒక్క క్షణమైనా నీ కృపా నను మరచిపోయినా
ఏమౌదునో ఊహించలేను
ఏమని వివరింతు నీ కృపా నాకు చాలిన నీ కృపా
2. ఒక్క పూటయైన నీదు మాట నను విడచిపోయినా
ఏమౌదునో ఊహించలేను
ఏమని వివరింతు నీ నమ్మకత్వమున్ వాగ్దానమిచ్చి నెరవేర్చావు
3. ఒక్క దినమైనా నీ సన్నిధి నను విడచిపోయిన
ఏమౌదునో ఊహించలేను
ఏమని వివరింతు విడువని నీదు స్పర్శను నాకు చాలిన నీ సన్నిధి (2)

Pall: Naa praanama Yehavaanu sannuthinchumaa
Aayana chesina vupakaaramulalo denini neevu maruvakuma
Anu Palla: Aaraadhana Sthuthi aaraadhanaa Aathmathonu
Sathyamuthonu thanivi teera ninnu sthuthiyincheda
1. Okka kshana maina nee krupaa nanu marachipoyina
Yemouduno voohinchalenu (2)
Yemani vivarinthu nee krupara naaku chaalina nee krupaa
2. Oka poota aina needu maata nanu vidachi poyina
Yemouduno voohinchalenu (2)
Yemani vivarinthu nee nammakathvamun
Vaagdaanamichchi neraverchaavu
3. Oka dinamaina nee Sannidhi nanu vidachipoyina
Yemouduno voohinchalenu (2)
Yemani vivarinthu Needu sparshanu
naaku chalina nee sannidhi

**45**

సాకీ: ఎన్నటికీ తీరునా – ఈనాటికీ తీరదు
అందుకే నీ ఋణం – మిగిలెగా నీ కృపై
పల్లవి: నీ కృపా జీవముకంటె ఉత్తమమైనది
నాదు పెదవులు నిత్యమూ ప్రభునే కీర్తించున్

1. ఆత్మీయ యాత్రలో నా బ్రతుకు మారదని
ఎన్నిమార్లు యత్నించి ఓడిపోయాను
అయినా త్రోసివేయక - క్రియలను నీవు చూడక
నీ కృపే - ఎన్నటికీ - చాలునంటివి

అపల్లవి : కృపా నీ కృపా - సజీవునిగా నను ఉంచింది
కృపా నీ కృపా ఇంకను నిలబెట్టింది
ఎన్నటికీ తీరదు ప్రభు యేసు నీ ఋణం -2 } 2

2. విశ్వాస యాత్రలో - గాలి తుఫానులలో
కొట్టబడి ఆదరణే కొల్పోయాను
పర్వతాలే తొలగిన - మెట్టలే - తత్తరిల్లిన
నీ కృపే ఎన్నటికీ వీడదంటివి ॥కృపా॥

3. నాదు శరీరమును - భాదించుచున్న ముల్లున్
ఎన్నో మార్లు తీయుమని ప్రార్థించాను
అయినా తీసివేయక - కృపయే నీకు చాలని
ఇందులోనే ప్రభుశక్తి - పూర్ణమౌనని ॥కృపా॥

4. జీవన యాత్రలో - కష్టాల బాటలో -
నిస్సహాయ- నిస్పృహలో నీరసించిపోయిన
సమయోచిత సహాయము అన్ని వేళలా పొందుటకు
ధైర్యముతో - కృపాసనము -చేరనిచ్చావు. ॥కృపా॥

Saaki : Yennatiki theeruna - Eenaatiki theeradhu
Andhuke nee runam - migilega nee krupai

Pall: Nee Krupaa jeevama kante vutthamamainadi
Naadu pedavulu nithyamu prabhune keerthinchun

1. Aathmeeya yaathralo naa brathuku maradani
Yennomaarlu yathninchi odipoyaanu
Ayinaa throsiveyaka kriyalanu neevu choodaka
Nee krupe yennatiki chaalunantivi

Anu Pallavi: Krupaa nee krupaa sajeevuniga nanu unchindi
Krupaa nee krupa inkanu nilabettindi
Yennatiki theeradu Prabhu yesu nee runam -2

2. Viswaasa yaathralo-gaali thufanulalo
Kottabadi aadarane kolpoyaanu } 2
Parvathaale thologina - mettale thattharillina
Nee krupe yennatiki Veedadantivi ॥Krupaa॥
3. Naadu sareeramunu baadhinchu chunna mullun
aenno maarlu theeyumani praardhinchaanu
Ayinaa theesiveyake krupaye neeku chaalani
Indulone Prabhu sakthi poornamounan ॥Krupaa॥
4. Jeevana yaathralo kashtaala baatalo
nissahaaya nispruhalo neerasinchi poyina
Samayochitha sahaayamu annivelala pondutaku
Dhairyamutho krupaasanamu cheranichaavu ॥Krupaa॥

**46**

పల్లవి: ఇశ్రాయేలు స్తోత్రముల మీద ఆసీనుడైన నా దేవా -2
అనుపల్లవి : స్తోత్రము స్తుతి స్తోత్రము స్తోత్రము
ఇదియే మా స్తోత్రార్పణ - 2
1. సర్వశక్తుడు సర్వాధికారి సార్వభౌముడు సర్వజ్ఞుడు
నీతిసూర్యుడు నిత్యనివాసి - (నిన్న నేడు మారని దేవుడు -2)॥స్తోత్రము॥
2. అత్యున్నతుడు అద్వితీయుడు - అమరత్వములో వసించువాడు
ఆదిసంభూతుడు - ఆశ్చర్య కరుడు
(ఆదియు అంతము లేని దేవుడు-2) ॥స్తోత్రము॥
3. జనముల ఆకలి తీర్చేదేవుడు - సమృద్ధి జీవము నిచ్చువాడు
జీవాధిపతి - జీవాహారం (జ్యోతిర్మయుడు జీవించు దేవుడు -2)
4. జనముల అల్లరి చల్లార్చువాడు- జీవజలములు ఇచ్చువాడు
జీవాధిపతి - జీవాహారం (జ్యోతిర్మయుడు జీవించు దేవుడు -2)

Pall: Israayelu sthothramula meeda aaseenudaina naa devaa-2
Anu Pallavi: Sthothramu sthuthi sthothramu sthothramu
Idiye maa sthothraarpana-2
1. Sarva sakthudu sarvaadhikari saar‹abhoumudu
Sarvagnudu neethi sooryudu nithya nivaasi

(ninna nedu maarani devudu) ॥Sthothramu॥

2. Athyunnathudu advitheeyadu amarathvamulo vasinchuvaadu
Aadi sambhoothudu aascharya karudu
( Aadiyu anthamu leni devudu-2) ॥Sthothramu॥

3. Janamula aakali theerche devudu
Samruddhi jeevamu nichchuvaadu
Jeevaadhipathi jeevaahaaram-
(Jyothirmayudu jeevinchu devudu -2) ॥Sthothramu॥

4. Janamula allari challaarchuvaadu -
Jeeva jalamulu ichuvadu
Jeevaadhipathee jeevaahaaram
(Jyothirmayudu Jeevinchu Devudu-2) ॥Sthothramu॥

**47**

పల్లవి : ఊరుకో నా ప్రాణమ కలత చెందకు
ఆనుకో ప్రభు రొమ్మున నిశ్చింతగా

అనుపల్లవి : ఎడారిదారిలోన కన్నీటిలోయలోన (2)
నా పక్షమందు నిలిచి – నా ముందరే నడిచి
నీ శక్తినే చాట – నన్నుంచెనే ఈ చోట
నిన్నెరుగుటే నా బలం – ఆరాధనే మా ఆయుధం

1. ఎఱ్ఱసముద్రాలు నా ముందు పొర్లుచున్న
ఫరో సైన్యమంతా నా వెనుక తరుముచున్న
నమ్మదగిన దేవుడే నడిపించుచుండగా
నడిమధ్యలో నన్ను విడిచిపెట్టునా? –2 ॥ఊరుకో॥

2. ఇంతవరకు నడిపించిన దాక్షిణ్యపూర్ణుడు
అన్యాయముచేయుట అసంభవమెగా
వాగ్దానమిచ్చిన సర్వశక్తిమంతుడు
దుష్కార్యము చేయుట అసంభవమెగా – 2 ॥ఊరుకో॥

3. అవరోధాలెన్నో నా చుట్టూ అలుముకున్నా
అవరోధాల్లోన్నే అవకాశాలను దాచెగా
యెహోవా సెలవిచ్చిన ఒక్కమాటయైనను
చరిత్రలో ఎన్నటికీ తప్పియుండలేదుగా – 2 ॥ఊరుకో॥

Pall: Ooruko naa praanamaa Kalatha chendaku
Aanuko Prabhu rommuna nischinthaga

Yedari daarilona kanneeti loyalona (2)
Naa pakshamandu nilichi Naa mundare nadichi
Nee shakthine chata nannunchene ee chota
Ninnerugute naa balam Aaraadhane naa aayudham ॥Ooruko॥

1. Yerra samudralu naa mundu porluchunna
Pharo sainya mantha naa venuka tharumuchunna
Namma dagina devude nadipinchuchundaga
Nadi madhyalo nannu vidichi pettuna -2 ॥Ooruko॥

2. Intha varaku nadipinchina daakshinya poornudu
Anyaayamu cheyuta asambhavamega
Vaagdaanamichchina sarvasakthi manthudu
Dushkaaryamu cheyuta asambhavamegaa - 2 ॥Ooruko॥

3. Avarodhaalenno naa chuttu alumukunna
Avarodhaallone awakaasaalanu daachega
Yehova selavichchina okka maatayainanu
Charithralo yennatiki thappi yundaleduga -2 ॥Ooruko॥

**48**

పల్లవి: ఇశ్రాయేలును..... ఇశ్రాయేలును..... ఇశ్రాయేలును
కాపాడువాడు కునుకడు నిద్రపోడు
మమ్ము కాపాడిన మా దేవా – ఇదియే మా జిహ్వార్పణ (2)

అనుపల్లవి: ఎందుకింత ప్రేమ నాపై చూపావు యేసయ్య
ఆయువున్నంత వరకు నీ స్తుతినే పాడెదా (2)

1. ఇన్నాళ్లకైనా.... ఫలములు కాయకున్న
నాకై నీవిచ్చిన... వనరులే వ్యర్ధమైన
ఈ సంవత్సరము కూడా ఉండనిమ్మని (2)
విజ్ఞాపనము చేయుచున్న ప్రధాన యాజక (2) ॥ఎందు॥

2. గోతిలోనికి దిగిన... మన్ను నిన్ను స్తుతించునా
గళమెత్తి పాడగలనా.... మృతుల లోకానా?
సజీవులు సజీవులే నిన్ను స్తుతియించెదరు (2)
ఈ కంఠము మూగబోకముందే ఆరాధించెదా (2) ॥ఎందు॥

3. నిరీక్షణే లేక... కలవరము చెందగా
అడుగులు తడబడగా - ఆప్తులే దూరమైన (2)
వాత్సల్య కటాక్షములు - ఎంతో ఉన్నతమై (2)
గొప్ప కార్యములు నా యెడల చేసియున్నావు ॥ఎందు॥

Pallavi: Israayelunu.....Israayelunu.......Israayelunu
kaapaadu vaadu kunukadu nidrapodu (2)
Mammu kaapaadina maa devaa idiye maa jihvaarpana

Anu Pallavi: yendukintha prema naapai choopaavu yesayya
Aayuvannantha varaku nee sthuthine paadeda (2)

1. Innaalla kaina phalamule kaayakunna
Naakai neevichchina vanarule vyardhamaina (2)
Ee samvathsaramu kooda vundanimmani
Vignaapanamu cheyuchunna pradhaana Yaajaka ॥yen॥
2. Gothi loniki digina mannu ninnu sthuthinchuna
Gala methi paada galanaa mrutula lokaana
Sajeevulu sajeevule ninnu Stuthiyinchedaru (2)
Ee kanttamu mooga boka munupe aaraadhincheda ॥yen॥
3. Nireekshane lekaa kalavaramu chendagaa
Adugulu tadabadagaa aaptule dooramainaa
Vaathsalya kataakshamulu - entho vunnathamai
Goppa kaaryamulu naa yedala chesi yunnaavu ॥yen॥

**49**

పల్లవి: వేనోళ్ళతో కొనియాడెదమ్ - యెహోవా నీ నామామున్
నీతిమంతుల దుర్గముగా - నీ నామమే మాగానమై
(గలమెత్తి కీర్తించెదమ్) -2
1. యెహోవా సాబోతు దేవుడ నీవె - సైన్యాలకే అధిపతివి -2
యుద్ధము యెహోవదే - (నీ నామమే మా జయం) -2 ॥వేనో॥
2. యెహోవా యీరే దేవుడ నీవే - చూచుకొనే మా తండ్రివి -2
పోషించె దేవుడ నీవే - (నీ నామమే మా జయం) -2 ॥వేనో॥

3. యెహోవా రాఫా దేవుడ నీవే – స్వస్థపరిచే వైధ్యుడవు –2
రోగాలనే తరిమే నామం – (నీ నామమే మా జయం) –2 ॥వేనో॥
4. యెహోవా మెక్కాదిష్కెము దేవ – పరిశుద్ధపరచు దేవుడవు –2
నీవే మా పరిశుద్ధత – (నీ నామమే మా జయం) –2 ॥వేనో॥
5. యెహోవా నిస్సీ దేవుడ నీవే – విజయ ధ్వజము నీవే ప్రభు–2
అధిక విజయమునిచ్చే దేవ – (నీ నామమే మా జయం) –2 ॥వేనో॥

Pallavi: Venollatho koniyaadedham yehova nee naamamun
Neethimanthula dhurgamuga - Nee Naamame maa gaanamai
Galametthi keerthinchedham

1. Yehova saabothu dhevuda neeve – Sainyaalake adhipathivi -2
Yuddhamu Yehovaadhe - (Nee naamame maa jayam) -2
2. Yehova yeere dhevuda neeve - Choochukone maa thandrivi -2
Poshinche dhevuda neeve - (Nee naamame maajayam) -2
3. Yehova Rapha dhevuda neeve - swasthapariche vaidhyudavu-2
Rogaalane tharime naamam - (Nee naamame maa jayam) -2
4. Yehova Mekkadhishkemu devaa - parishuddhaparachu dhevudavu
Neeve maa parishuddhatha - (Nee naamame maa jayam) 2
5. Yehova Nissi dhevuda neeve - Vijaya dhwajamu neeve prabhu
Adhika vijayamunicche deva - (Nee naamame maa jayam) 2

**50**

పల్లవి: ప్రియమైన దేవా – నా కన్న తండ్రీ
నా ఆత్మ దీపమును వెలిగించిన నాన్న
ఆత్మలో పెల్లుబికిన ఆక్రంధన కేక
ఆత్మతో సత్యముతో ఆరాధించెద

అను పల్లవి: అబ్బా తండ్రీ అని ఆరాధించక
మౌనముగా నేనెట్లు ఉండగలనయా } 2
ఉండలేనయ్యా – నేనుండలేనయ్యా

1. దోషభరితమైన ఆత్మకు ప్రతిగా
దత్త పుత్రాత్మను ఇచ్చిన నా త్రండ్రీ
ఏకైక పుత్రునే నాకై వెనుదీయని
నీ ప్రేమ మరచి భయమొందుదునా ॥అబ్బా త్రండీ॥

2. నా జీవిత భారం భరియించలేక
నా అక్కరలన్నీ వెక్కిరించుచుండగా
భూమి ఆకాశము సమస్తము నావని
నావన్నియు నీవన్న మాటే చాలని ॥అబ్బా త్రండీ॥

3. నా పాపము బట్టీ రాళ్ళు రువ్వ నోయని
ఇంకా దూరంగా నేవచ్చుచుండగా
నాకై పరుగెత్తి నన్ను హత్తుకొని
ఏ రాయి తాకకుండ అడ్డగ నిలిచావే ॥అబ్బా త్రండీ॥

Pallavi: Priyamaina Deva - Naa kanna Thandri
Naa aathma deepamunu veliginchina nanna
Aathmalo pellubikina aakrandhana keka
Aathmatho sathyamutho aaradhinchedha

Anu Pallavi: Abba thandri ani aaradhinchaka
mounamuga nenetlu undagalanaya } 2
Undalenayya - nenundalenayya

1. Dhoshabharithamaina aathmaku prathiga
Dhattha puthrathmanu icchina naa thandri
Yekaika puthrune naakai venudheeyani
Nee prema marachi bhayamondhudhunaa? ॥ Abba thandri ॥

2. Naa jeevitha bharam bhariyinchaleka
Naa akkaralanni vekkirinchuchundaga
Bhoomi aakasham samasthamu naavani
Naavanniyu neevanna maate chaalani ॥ Abba thandri ॥

3. Naa Paapamu batti raallu ruvvunoyani
Inkaa dhooramga ne vacchuchundaga
naakai parugetthi nannu hatthukoni
Ye raayi thaakakunda adduga nilichaave ॥ Abba thandri ॥

51

పల్లవి: తల్లిలా ఆదరణ – ఎల్ షద్దాయి రొమ్మున
హేతువు చూడని నీ ప్రేమ హత్తుకున్నది హృదయాన
అను పల్లవి: ఎల్ షద్దాయి ఆదరణ – ఎల్ షద్దాయి ఆదరణ
నా ఆవేదనను ఆరాధనగా మార్చివేసావే (2) మార్చివేసావే

1. కడసారి కలువరి యాత్రలో – తల్లడిల్లిన తనయ తల్లితో
అమ్మ ఇదిగో నీ కుమారుడేయని– ప్రాణాలే పోతున్నా ఆదరించావే
తల్లినే నిర్మించిన మనసుకు ఉండద ఈ ప్రేమ
తల్లిలాంటి ఆదరణే – తుడిచినది నా కన్నీలళ్ళే
2. ప్రతిసారి ప్రభుని రొమ్మున –ఆనుకొనే నీ ప్రియ శిష్యునితో
ఇకపైన ఆరొమ్ము ఉండబోదని –ఇదిగో నీ తల్లి అని ఆదరించావే
అనాథగా నన్నెన్నడు – విడువనిది నీ ప్రేమ
క్రీస్తు ప్రేమనుండి – నన్నేదీ ఎడబాపదు
3. పిల్లలు పోయిన ఎలుగు బంటిలా – శత్రువునే చీల్చివేసావే
అరచే తులలోనే చెక్కుకున్నావే – రోషముతో ఒడిలో దాచుకున్నావే
నన్ను ముట్టినవాడు నీ – కన్ను గుడ్డునే ముట్టాడని
నా యెడల నీప్రేమ – ఎందాకైనా వెళుతుంది
4. దినమెల్ల చేతులు చాపావు – లోబడనొల్లని మాయెడ నీ ప్రేమ
కోడి తన పిల్లలను చేర్చునట్లుగా – నిత్యమూ రెక్కల క్రింద దాచియుంచావే
బలమైన మారణాన్నే – లెక్కచేయనిది ఈ ప్రేమ
రక్తాన్నే కార్చినది – ప్రాణాలే అర్పించినది.

Pallavi: Tallilaa aadarana — El Shaddai rommuna
Hethuvu choodani nee prema hatthukunnadi hrudayaana
Anu Pallavi: El Shaddai aadarana - El Shaddai aadarana
Naa aavedananu aaradhanaga maarchivesaave (2)
Maarchivesaave

1. Kadasaari kaluvari yaathralo - Talladillina tanaya tallito
Amma idigo nee kumarudeyani - Praanaale pothunnaa aadarinchave

Tallinae nirminchinaa manasuku undada ee prema
Tallilanti aadarane - Tudichinadi naa kannille ॥El Shaddai॥

2. Pratisari prabhu ni rommuna - Aankone nee priya shishyunito
Ikapaina aarommu undabodhani -
Idigo nee talli ani aadarinchave
Anaathaga nannennadu - Viduvanidi nee prema
Kreesthu premanundi - Nannedi edabaapadu ॥El Shaddai॥

3. Pillalu poyina elugu bantila - Shatruvuney cheelchivesaave
Arache thulaloney chekkukunnave - Roshamutho odilo daachukunnave
Nannu muttinavadu nee - Kannu guddune muttadani
Naa yedala nee prema - Endaakaina veluthundi ॥El Shaddai॥

4. Dinamella chetulu chaapaavu - Lobadanollani maayeda nee prema
Kodi tana pillalanu cherchunattuga
Nithyamu rekkala krindha daachiyunchave
Balamaina maaranaanne - Lekkacheyanidhi ee prema
Rakthanne kaarchinadi - Praanaale arpinchinadi ॥El Shaddai॥

**52**

పల్లవి: కలువరి సిలువ త్యాగమదీ - రక్తము ఏరులై పారినది
వడిగా పారు ఈ నది (శుద్ధునిగా నన్ను చేసినది) (2)
అను పల్లవి: సమాప్తము ఇక సమాప్తము –క్రీస్తులో అన్ని సమాప్తము (2)
స్త్రోత్రము స్తుతి స్త్రోత్రము - హల్లెలుయ స్తుతి స్త్రోత్రము (2)

1. సర్వాంగ హోమము గావించి - బలులన్నిటిని ముగించినది
అపరాధ భావము తుడిచినది - కలువరి సిలువా కార్యమది ॥సమా॥

2. తరతరాలుగా తరుముచు ఉన్న - శాపములన్ని సామాప్తము
మ్రానుమీద వ్రేలాడే - క్రీస్తులో అన్నియు సమాప్తమే ॥సమా॥

3. మరణపు ముల్లు పాపమే - విరిచినది ప్రభు రక్తమే
పాపపు బలము శాస్త్రమే - క్రీస్తులో అన్నియు సమాప్తమే ॥సమా॥

Pallavi: Kalavaari siluva tyaagamadhee - Rakthamu eerulai paarinadi
Vadiga paaru ee nadi — (Shuddhuni ga nannu chesinadi) (2)

Anu Pallavi: Samaaptamu ika samaaptamu -
Kreesthulo anni samaaptamu (2)
Stothramu sthuthi stothramu -
Halleluya sthuthi stothramu (2)

1. Sarvaanga homamu gaavinchi - Balulannitini muginchinadhi
Aparaadha bhaavamu tudichinadi - Kalavaari siluvaa kaaryamadi ॥ Samaaptamu ॥

2. Taratataraaluga tarumuchu unna - Shaapamulanni samaaptamu
Mraanumeeda vrelade - Kreesthulo anniyvu samaaptame

3. Maranapu mullu paapame - Virichinadi Prabhu rakthame
Paapapu balamu shaastrame - Kreesthulo anniyu samaaptame ॥ Samaaptamu ॥

**53**

పల్లవి: నీ కృపాతిశయమును అనునిత్యమూ
నే కీర్తించెద తరతరములకు
నీ విశ్వాస్యతను నే ప్రచురింతును

అను పల్లవి: నీ కృపా – నీ కృపా ఆకాశము కంటె హెచ్చైనది
మౌనిగా ఎటులుండెదా .... – సాక్షిగా ప్రచురించక ...
నా తుది శ్వాస వరకు – నీ చెంత చేరేవరకు (2)

1. ఇంకా బ్రతికి ఉన్నానంటే – అది కేవలము నీ కృపా
ఇంకా సేవలో ఉన్నామంటే – అది కేవలము నీ కృప
ఏ మంచితనము లేకున్నను – ఏ మంచితనము లేకున్నను
కొనసాగించినదీ నీ కృపా – నిలబెట్టుకున్నది నీ కృపా ॥నీ కృపా॥

2. పది తరములుగా వెంటాడిన – మోయాబు శాపము
నీ కృపను శరణు వేడగా – మార్చెనే వేయి తరముల్
అన్యురాలైన ఆ రూతును – ధన్యురాలుగా మార్చినదీ
నీ కృపయే నన్ను దీవించగా – ఏ శాపము నాపై పనిచేయదు ॥నీ కృపా॥

3. ప్రియులె నన్ను విడనాడినా – శోకమే నా లోకమా ?
అనాథగా నే మిగిలానే !– నా కథ ముగిసినదే !

నీ కుడిచేతిలో ఉంచగనే - బెన్యామీను వంతు గామారే
అయిదంతలాయె నా భాగ్యమూ-విధిరాతనే మార్చే నీ కృపా ॥నీ కృపా॥

4. ఇల్లు వాహనమున్నాయంటే -నీదు కృపా దానమే
బలము ధనము ఉన్నాయంటే -నీదు కృపా దానమే
ఏ అర్హతా నాలో లేకున్నను- కృపా భిక్షయే నా యెడల
జీవితమంతా కృతజ్ఞుడను - జీవితమంతా పాడెదను ॥నీ కృపా॥

5. ఆరోగ్యం, ఉద్యోగం ఉన్నాయంటే - కేవలము నీ కృపా
మెతుకు, బ్రతుకు ఉన్నాయంటే - కేవలము నీ కృప
కృపతోనే రక్షణ ఇచ్చావు - నా క్రియ వలన కానేకాదు
జీవిత మంతా ఋణస్థుడను - నీయందే నిత్యమూ అతిశయము ॥నీ కృపా॥

Pallavi: Nee krupaathishayamu anunityamoo
Ne keerthincheda taratharamulaku
Nee vishwasyatanu ne prachurintunu a

Anu Pallavi: Nee krupa - nee krupa - Aakaashamu kante hechainadi
Mouniga etulundeda... - Saakshiga prachurinchaka...
Naa thudi shvaasa varaku - Nee chentha cheravaraku

1. Inkaa brathiki unnaanante - Adi kevalamu nee krupa
Inkaa sevalo unnaamante - Adi kevalamu nee krupa
Ye manchithanamu lekunnanu - Ye manchithanamu lekunnanu
Konasaginchinadhi nee krupa - Nilabettukunnadhi nee krupa

2. Padi tharamuluga ventaadina - Moayabu shaapamu
Nee krupanu sharanu vedaga - Maarchene veeyi tharamul
Anyuraalaina aa roothunu - Dhanyuraaluga maarchindadhi
Nee krupaye nannu dheevinchaga - Ye shaapamu naapai panicheyadu

3. Priyule nannu vidanaadina - Shokame naa lokamaa?
Anaathaga ne migilane! - Naa kadha mugisinade!
Nee kudichayitilo unchagane - Benyaameenu vantugaamaare
Ayidanthalaaye naa bhaagyamoo - Vidhiraathane maarche nee

4. Illu vaahanamunnayante - needu krupaa daaname

Balamu dhanamu unnayante - needu krupaa daaname
Ye arhataa naalo lekunnanu - krupaa bhikshaye naa yedala
Jeevitamanthaa krutagnudanu - jeevitamanthaa paadedanu

5. Arogyam, udyogam unnayante - kevalamu nee krupaa
Methuku, brathuku unnayante - kevalamu nee krupaa
Krupathone rakshana ichchaavu-naa kriya valana kaanekaadu
Jeevita manthaa runasthudanu - neeyande nityamu atishayamu

**54**

పల్లవి: చింతించుట న్యాయమా ? ఓ నా ప్రాణమా - 2
నీ చింతా యావత్తు (ప్రభుపైనే వేయుమా)-2

అను పల్లవి: జరిగేది తండ్రి చిత్తమే - ఒరిగేదీ నా మేలుకే
ప్రభు నందు ఆనందమే - బలమునకు ఆధారమే - 2

1. గాయమెంత గొప్పదో ముత్యమంత గొప్పది -2
గాయానికి భయపడే పిరికాత్మ కాదిది -2 ॥జరిగేది॥

2. నీవు ఎగరాలంటే - నీ గూడు చెదరాలి
పక్షిరాజువు నీవు - రాజి పడలేవు ॥జరిగేది॥

3. గోలియాతును గెలిచే- యెహోవా నామమునే
జెండా ఎగరేసే - దావీదు పురమునే ॥జరిగేది॥

4. పిలుపు ఎంత గొప్పదో - యుద్ధమంత గొప్పది
నమ్మదగిన వాడు - నిను పిలిచిన దేవుడు ॥జరిగేది॥

Pallavi: Chintinchuta nyaayamaa? O naa praanamaa - 2
Nee chintaa yaavattu (Prabhu paine veyumaa) - 2

Anu Pallavi: Jarigedi tandri chittame - Origedi naa meluke
Prabhu nandu aanandame - Balamunaku aadharaame - 2

1. Gaayamenta goppado muthyamantha goppadi - 2
Gaayaniki bhayapade pirikaatma kaadidi - 2 ॥Jari॥

2. Neevu egaraalante - nee goodu chedaaraali
Pakshiraajuvu neevu - Raaji padalevu ॥Jari॥

3. Goliathunu geliche - Yehovaa naamamune
Jenda egarese - Daaveedu puramune ॥Jari॥

4. Pilupu enta goppado - Yuddhamantha goppadi
Nammadagina vaadu - Ninu pilichina Deevudu ॥Jari॥

**55**

పల్లవి: ప్రభునీదు సన్నిధిలో – సంపూర్ణ సంతోషం
పరవశమొందే నా మది – నీ సన్నిధీ చేరి

అను పల్లవి: ఎల్ బేతేల్ –ఎల్ బేతేల్ – బేతేలు దేవుడే నా దేవుడు
ఆరాధనా ఆరాధనా ఆర్పజాలని ఆరాధనా
నీవిక్కడ ఉన్నావు–నన్ను దర్శించావు– నాదిశనే మార్చావు
కృతజ్ఞత భాష్పాలతో – తడిపెద నీ పాదాలను

1. సంపాదనే నాదు ధ్యేయమని
ఇహలోకమే నాదు స్వర్గమని
పరలోక గవిని నే మరచి – పరమార్ధాన్నే విడచితిని
అంతా భ్రాంతియే నని – ఏదీ నాది కాదని
నీవే నాదు సర్వమని – (గ్రహియించి నీ సన్నిధి చేరితిని)

2. ఎడారి లోని బాటసారిలా – వెంటాడెనే నాదు చేదు గతం
గురి లేని జీవిత వలయంలో – పోరాడి అలసి సోలితిని
జీవాలయములో నను తాకి – సమృద్ధి జీవముతో నింపితివి
నా దేవుని యీమందిరంబును – (క్షణమైనా నే విడచి బ్రతుక జాలను)

3. ఇహలోక మహిమను వెంటాడుతూ – అంతా చివరికి మోసమని
యేదియు నాతోడు రాలేదని – ఏకాకిగా నేను మిగిలితిని
నీ తేజో మహిమను చూపావు – నాతో నిబంధన చేసావు
్రానీవిచ్చిన మాటను నెరవేర్చు వరకు–(విడువక ఎడబాయక ఉందునంటివి)

4. నిజమైన దీవెనలు కావాలని – పెనూయేలులో పోరాడితిని
నాపేరు మారేనని మురిసితిని – అయినా ప్రభావము చూడకుంటిని
తిరిగి నీ ఆలయాన స్థిరపరచి – నీదు సాక్షిగా నన్ను మలచి
నా పక్షమందు నీవే నిలచి – (తరతరాల దీవెనగా మార్చితివి)

Pallavi: Prabhuneedu sannidhilo - sampoornna santosham
Paravashamonde naa madi - nee sannidhee cheri

Anu Pallavi: El Bethel - El Bethel - Bethelu devude naa devudu
Aaradhana aaradhana aarpajalani aaradhana

Neevikkada unnaavu - nannu darshinchavu - naa dishane marchavu
Kritagnata bashpalato - tadipeda nee paadalanu

1. Sampaadane naadu dheyamani
   Ihalokame naadu svargamani
   Paraloka gavini ne marachi - paramardhanne vidachitini
   Anta branthiye nani - edhi naadi kaadani
   Neeve naadu sarvamani - (grahiyinchi nee sannidhi cheritini)
2. Edari loni batasarila - ventaadene naadu chedu gatam
   Guri leni jeevita valayamlo - poradi alasi solitini
   Jeevalayamulo nanu taaki - samruddhi jeevamuto nimpitivi
   Naa devuni ee mandirambunu - (kshanamaina ne vidachi bratuku jalanu)
3. Ihaloka mahimanu ventaadutoo - antaa chivariki mosamani
   Yediyu naa todu raledani - ekaakiga nenu migilitini
   Nee tejo mahimanu choopavu - naato nibandhana chesavu
   Neevichina maatanu neraverchu varaku - (viduvaka edabayaka undunantivi)
4. Nijamaina deevenalu kaavalani - Penuyelulo poraditini
   Naa peru marenani murisitini - ayina prabhavamu choodakuntini
   Tirigi nee aalayana sthiraparchi - needu saakshiga nannu malachi
   Naa pakshamandu neeve nilachi - (taratarala deevenaga marchitivi)

**56**

పల్లవి: నా కన్నా నన్ను బాగా తెలిసిన దేవా
అందుకే నా యేసయ్యా నిన్నే నమ్మెద
నా కన్నా నన్ను బాగా ప్రేమించిన దేవా
అందుకే నేనేమైనా నిన్నారాధించెద

1 నేను తలచిన తలంపులు నెరవేరక పోయినా
నేను చూసిన కలలన్నీ దూరమైన
భూమి కన్నా ఆకాశం ఎంత ఉన్నతమో?
నా ఎడల నీ తలంపులు అంతే ఉన్నతము (2) ॥నా కన్నా॥

2. నేను తలచిన దారులు – ఎడారులైపోయిన
నేను నడిచే మార్గాలు – మూసుకొపోయిన
నా కంటే నా రేపటిని – ఎరిగియున్న తండ్రి
మూసిన తలుపుల వెనకన ఎన్నో – మేలులు దాచితివి (2)॥నా కన్నా॥

3. నేను చేసిన ప్రార్థనలు – విని జాప్యము చేసిన
నిశ్శబ్దమే నాకు జవాబై – నన్ను శోధించిన
అర్థం కాకపోయినా – నిన్నే నమ్మెద
నా కన్నా నన్ను బాగా అర్థం– చేసుకున్న దేవా (2) ॥నా కన్నా॥

4. అంతా అయిపోయిందని – అందరూ చెప్పగా
భయపడక – నమ్మిక మాత్రమే– ఉంచుమన్నావుగా
సమాధి యాత్రను మాన్పించి – సజీవ సాక్షిగా నను జేసి
శోకము నిండిన నా ఇంట– స్తుతి గానముతో నింపితివి(2)॥నా కన్నా॥

Pallavi: Naa Kanna Nannu Baaga Thelisina Devaa"Anduke Naa Yesayya Ninne Nammeda"Naa Kanna Nannu Baaga Preminchina Devaa"Anduke Nenemainaa Ninnaaraadhinchedaa

1. Nenu Thalachina Thalampulu Neraveraka Poyinaa
Nenu Choosina Kalalanni Dooramaina
Bhoomi Kanna Aakaasham Entha Unnathamo?
Naa Edala Nee Thalampulu Anthe Unnathamu ॥Naa Kanna॥

2. Nenu Thalachina Daarulu – Edaarulaipoyina
Nenu Nadiche Maargaalu – Moosukapoyina
Naa Kante Naa Repatini – Erigiyunna Thandri
Moosina Thalupula Venakana Enno – Melulu Daachithivi"

3. Nenu Chesina Praarthanalu – Vini Jaapyamu Chesina
Nisshabdame Naaku Javaabai – Nannu Shodhinchina
Artham Kaakapoyinaa – Ninne Nammeda
Naa Kanna Nannu Baaga Artham Chesukunna Devaa

4. Anthaa Ayipoyindani – Andaroo Cheppagaa
Bhayapadakaa – Nammika Maathrame Unchumannavugaa
Samaadhi Yaathranu Maanpinchi–Sajeeva Saakshigaa Nanu Jesi
Shokamu Nindina Naa Inta – Sthuthi Gaanamutho Nimpithivi

**57**

పల్లవి: నీవే... నీవే... నా సర్వము
నీవే... నీవే... నా ఆధారము
యేసయ్యా.... యేసయ్యా...
నా హృదయార్పణ నీకేనయ్య

అనుపల్లవి: నీ దీవెనలకంటే – నీకై నా తృష్ణ
నీ వరములకంటే – నీకై నా తృష్ణ
నీ కార్యములకంటే – నీకై నా తృష్ణ
నీ స్వస్థతల కంటే – నీకై నా తృష్ణ
నిన్ను తప్ప మరియేది కోరను (2)

1. దుప్పి నీటి వాగులకై – తృష్ణతోడ తపియించునట్లు
నాఆత్మ నీ కొరకై తపియించెను
నిన్ను తప్ప మరియేది కోరను(2)

2. నీ సన్నిధి నాతోడు రాకా – నిన్ను విడచి పోలేను ప్రభువా
దయచేసి నీ మహిమ చూపించుము
నీ కృప తప్ప మరియేది కోరను (2)

3. ఒక్క వరమే అడిగితిని – నీ ముఖదర్శనము నేను చూడ
నీ ఆలయము నందు ధ్యానించను
నిన్ను తప్ప మరియేది కోరను (2)

Pallavi: Neeve… Neeve… Naa Sarvamu
Neeve… Neeve… Naa Aadhaaramu
Yesayya… Yesayya…
Naa Hrudayaarpana Neekenayya

Anupallavi: Nee Deevenalakante… Neekai Naa Trushna
Nee Varamulakante… Neekai Naa Trushna

Nee Kaaryamulakante… Neekai Naa Trushna
Nee Swasthathala Kante… Neekai Naa Trushna
Ninnu Thappa Mariyedi Koranu (2)

1. Duppi Neeti Vaagulakai – Trushnathoda Thapiyinchunatlu
Naa Aatma Nee Korakai Thapiyinchenu
Ninnu Thappa Mariyedi Koranu…

2.Nee Sannidhi Naa Thodu Raakaa - Ninnu Vidachi Polenu Prabhuvaa
Dayachesi Nee Mahima Choopinchumu
Nee Krupa Thappa Mariyedi Koranu…

3.Okka Varame Adigithini Nee Mukha Darshanamu Nenu Chooda
Nee Aalayamu Nandu Dhyaaninchanu
Ninnu Thappa Mariyedi Koranu…

**58**

పల్లవి: ఎల్ రోయీ… నన్ను చూచుచున్న దేవ
కనీళ్ల భాషను ఆలకించువాడా…
నన్ను విడిచిన వారున్నారు వెలివేసిన వారున్నారు
కాని ఎల్ రోయీ – నీవే నన్ను వెదికావు (2)

అనుపల్లవి: నన్ను చూసిన చూపే నా బలం – నన్ను పిలిచిన స్వరమే నా జీవం
నా కథ ముగియలేదని – నీకు నే తోడున్నానని
ఎల్ రోయీ నీవన్నావు – ఎల్ రోయీ నీవున్నావు

1. అడవి దారిలో ఒంటరిగా నడిచినా
అలసిన హృదయం భారమై నలిగినా
నాపేరు పలికి నన్ను వెదకి దర్శనమిచ్చావు
ఎల్ రోయీ… నా దిశనె మార్చావు (2)

2. నా గమ్యమే కనుమరుగైన వేళలో
భూమిని చీల్చి దాహాన్నే తీర్చావు
నిరాశ మధ్యలో ఆశలు నింపి నిరీక్షణిచ్చావు
ఎల్ రోయీ… నా కథనె మార్చావు (2)

3. బానిసగా లోకమే నన్ను పిలచినా
భాగ్యవతిగా నీవే నన్ను మార్చావు
దాసినైనను లేవనెత్తి మహారాణిగా చేశావు
ఎల్ రోయీ… నా కథనె మార్చావు (2)

Pallavi: El Roi… Nannu Choochuchunna Devaa
Kanneella Bhaashanu Aalakinchuvaadaa…
Nannu Vidichina Vaarunnaru, Velivesina Vaarunnaru
Kaani El Roi… Neeve Nannu Vedikaavu (2)

Anu Pallavi: Nannu Choosina Choope Naa Balam – Nannu Pilichina Swarame Naa Jeevam
Naa Katha Mugiyaledani – Neeku Ne Thodunnaanani
El Roi Neevannaavu – El Roi Neevunnaavu

1. Adavi Daarilo Ontarigaa Nadichinaa
Alasina Hrudayam Bhaaramai Naliginaa
Naa Peru Paliki Nannu Vedaki Darshanamichchaavu
El Roi… Naa Dishane Maarchaavu (2)

2. Naa Gamyame Kanumarugaina Velalo
Bhoomini Cheelchi Daahaanne Teerchaavu
Niraasha Madhyalo Aashalu Nimpi Nireekshanichchaavu
El Roi… Naa Kathane Maarchaavu (2)

3. Baanisagaa Lokame Nannu Pilachinaa
Bhaagyavathigaa Neeve Nannu Maarchaavu
Daasinainanu Levanetthi Mahaaraanigaa Jeshaavu
El Roi… Naa Kathane Maarchaavu (2)

**59**

పల్లవి: ప్రార్థనలో నేను పోరాడెదా – అలయక నీ పాద సన్నిధిలో –2
విశ్రమింపను నేనెన్నడూ నిన్ను – విశ్రమింపనీ యనుఎన్నడూ

అనుపల్లవి: ప్రభువా నన్ను జ్ఞాపకము చేసుకొనుమా (2)
ఈ ఒక్క సారి దయచూపుమయ్యా (2)

1. పాపపు కేకలు పైపైకెగసినా – ప్రార్థన ధూపము పైపైకెగరనీ
తీర్పు ముందు కృపయె గెలవని – నీ దయ మమ్ము చేరనిమ్ము

అబ్రాహాము మొరను జ్ఞాపకముంచి – లోతును కాపాడినావు
నా ఇంటివారిని కరుణించుమా – నా కుటుంబమును రక్షించుమా

2. వైరి మాటలే తూటాలుగ మారి – మానని గాయాన్ని మరి మరి రేపగా
నీ సన్నిధిలో బహుగా ఏడ్చి – నీ కృపనిమ్మని మరి మరి కోరగా
హన్నా మొరను జ్ఞాపకముంచి – గర్భమును తెరచినావు
మూసిన ద్వారాలు తెరిపించుమా – అవమానమంతా తొలగించుమా

3. బానిస బ్రతుకులె బరువైపోగా – తమ చేతి ఫలమే దోచబడగ
నిట్టూర్పులతో నీ దయ కోరగా – ఆ తండ్రి మనసె అల్లాడిపోయేగా
ఇశ్రాయేలు మొరను జ్ఞాపకముంచి – బంధకాలు తొలగించినావు
తరాల శాపమును తొలగించుమా – మా బంధకములన్ని విరిచేయుమా

4. పాపపు ఊబిలో కూరుకుపోయెను – జీవిత గమ్యమే చెదరిపోయెను
అభిషేక బలమును చేజార్చుకొని – నిస్సహాయ స్థితిలో బందీ ఆయెను
సంసోను మొరను జ్ఞాపకముంచి – నూతన బలమిచ్చినావు
ఆరిన అభిషేకం రగిలించుమా – నీ మహిమ తిరిగి రప్పించుమా

Pallavi: Praarthanalo Nenu Poraadedaa… Alayaka Nee Paada Sannidhinaa (2)
Vishramimpanu Nenennadoo Ninnu… Vishramimpaniyanu Ennadoo

Anu Palalvi: Prabhuvaa Nannu Gnaapakamu Chesukonumaa (2)
Ee Okka Saari Dayachoopumayyaa (2)

1. Paapapu Kekalu Paipaikegasinaa Praarthana Dhoopamu Paipaikegaranee
Teerpu Mundu Krupaye Gelavani Nee Daya Mammu Cheraneemmu
Abrahaamu Moranu Gnaapakamunchi Lothunu Kaapaadinaavu
Naa Intivaarini KaruninChumaa Naa Kutumbamunu Rakshinchumaa

2. Vairi Maatale Thootaaluga Maari Maanani Gaayaanni Mari Mari Repagaa
Nee Sannidhilo Bahugaa Edchi Nee Krupanimmani Mari Mari Koragaa
Hannaa Moranu Gnaapakamunchi Garbhamunu Therachinaavu
Moosina Dvaaralu Theripinchumaa Avamaanamanthaa Tholaginchumaa

3. Baanisa Brathukule Baruvaipogaa Thama Chethi Phalame Dochabadagaa
Nittoorpulatho Nee Daya Koragaa Aa Thandri Manase Allaadipoyegaa
Ishraayelu Moranu Gnaapakamunchi Bandhakaalu Tholaginchinaavu
Tharaala Shaapamunu Tholaginchumaa Maa Bandhakamulanni Viricheyumaa

4. Paapapu Oobilo Koorukupoyenu Jeevitha Gamyame Chedaripoyenu
Abhisheka Balamunu ChejaarChukoni Nissahaaya Sthithilo Bandee Aayenu
Samsonu Moranu Gnaapakamunchi Noothana Balamichchinaavu
Aarina Abhishekam Ragilinchumaa Nee Mahima Thirigi Rappinchumaa

**60**

పల్లవి: కన్నీళ్లే కీర్తనలాయే – గాయాలే గానాలాయే
కాచినావు కాపాడెదవు – మోసినావు మోయుదువు
మారని దేవా మహోన్నతా – ఇదియే మా కృతజ్ఞత–2
ఎలా తీర్చగలను నీఋణమును.... (2)

1. అర్హతేలేని నాపై – అంతులేని కృపను చూపి...
ప్రేమతో పిలచితివి – తండ్రివై మోసితివి

నే తూలిన ప్రతి క్షణాన – భుజములపై మోసితివి
నమ్మకమే లేని నన్ను – నమ్మినా ప్రేమవు నీవు –2

2. నే చూడని యుద్ధాలు – నీవే పోరాడితివి
తెలియని ఆపదనుండి – నీవే కాపాడితివి
నేనడుగని దీవెనలు – మెండుగా నొసగితివి
నాదు బలహీనతకంటే – కృపయే బలమైనది

3. వాగ్దానములనిచ్చి – జీవాలయము కట్టి
నీ స్పర్శ తాకినవారే – సాక్షులుగా నిలిచారే
నీదు సమృద్ధి చేత – పోషించుచున్నావే
మా ప్రేమ మారినా – నీ ప్రేమ మారలేదు

4. మహిమయే లేని చోట – మహిమను రప్పించావే
ఇంతవరకు సహాయకుడవై – ఎబెనెజరువైనావే
గొర్రెపిల్ల రక్తముతో – మా కథనె వ్రాసావే
నీ పిలుపు మారదు – ఎన్నడూ ఓడిపోదు

Pallavi: Kanneelle Keerthanalaaye - Gaayaale Gaanaalaaye
Kaachinaavu Kaapaadedavu - Mosinaavu Moyuduvu
Maarani Devaa Mahonnathaa - Idiye Maa Krutagnatha (2)
Ela Teerchagalanu Nee Runamunu… (2)

1. Arhathaleni Naapai - Anthuleni Krupanu Choopi…
Prematho Pilachithivi - Thandrivai Mosithivi
Ne Thoolina Prathi Kshanaana - Bhujamulapai Mosithivi
Nammakame Leni Nannu - Nammina Premavu Neevu (2)

2. Ne Choodani Yuddhaalu - Neeve Poraadithivi
Theliyani Aapadanundi - Neeve Kaapaadithivi
Nenadugani Deevenalu - Mendugaa Nosagithivi
Naadu Balahenathakante - Krupe Balamainadi

3. Vaagdhaanamulanicchi - Jeevaalayamu Katti
Nee Sparsha Thaakinavaare - Saakshulugaa Nilichaare
Needu Samruddhi Chetha - Poshinchuchunnaave
Maa Prema Maarinaa - Nee Prema Maaraledu

4. Mahimaye Leni Chota - Mahimanu Rappinchaave
Inthavaraku Sahaayakudavai - Ebenezeruvainaa ve
Gorrepilla Rakthamutho - Maa Kathane Vraasaave
Nee Pilupu Maaradu - Ennadu Odipodhu

సాంగ్స్ ఆఫ్ లైఫ్

సాంగ్స్ ఆఫ్ లైఫ్

Now therefore write ye this song for you, and teach it the children of Israel: put it in their mouths, that this song may be a witness for me against the children of Israel. Moses therefore wrote this song the same day, and taught it the children of Israel. Deuteronomy 31: 19, 22.
...God my maker, who giveth songs in the night Job 35:10



On the inspiration of the Spirit of God through the above verses, Dr Asher Andrew, a man of God and Founder Pastor of THE LIFE TEMPLE church by calling of the Lord, Behavioral Cardiologist and Cognitive Therapist (Psychologist) by profession and a writer and lyricist by passion, with a unique revelation given to him to blend psychological and spiritual healing, has penned the messages of God and the way Lord started comforting him into songs and thus the Songs Of Life took shape.
Being encountered by God at the age of 10 through the Gospel has accepted Christ as his personal savior. He is a double gold medalist i.e both in post Graduation and Ph.D in Health Psychology from the University of Hyderabad. He was an All India topper in the field of Clinical Health Psychology and represented India at the World Congress Canada 2018. He, as a behavioural scientist has many international scientific publications and is also a Consultant behavioural cardiologist.

He is the founder chairman of Abundant Life Foundation, that caters to the psychospiritual needs of the larger society where thousands have been relieved of their psychological pain. He is also the chairman of The Life Temple Medical Services.

In the year 2019, God revealed His perfect will regarding the establishment of a Church in Hitec City, Hyderabad, India, with a vision of John 10:10 and Acts 2:42 for enabling believers across the globe to experience the abundance of life through Christ.
Thus, these Songs of Life will fulfill the very purpose of glorifying the Lord as the shackles of bondages being healed psycho-spiritually into a heavenly experience of Unstoppable praise and worship.

www.thelifetemple.com/resources